# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :20 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 07-03-2024 | పేజీలు:4 వెల: 2.00


## వైసీపీలోకి ముద్రగడను ఆహ్వానించిన మిథున్ రెడ్డి

అమరావతి,కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను ఎంపీ మిథున్ రెడ్డి వైసీపీ పార్టీలోకి రమ్మని ఆహ్వానించారు. ఆ మధ్య జనసేనలోకి వెళ్లేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముద్రగడను.. పవన్ కల్యాణ్ ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానిస్తారనే ప్రచారం సాగింది.. కానీ, ఏం జరిగిందో తెలియదు.. ఈ వ్యవహారంలో ఎలాంటి ముందుడుగు పడలేదు.. ఆ తర్వాత ఈ పరిణామాలపై ముద్రగడ పద్మనాభం అసంతృప్తి వ్యక్తం చేశారు.ముద్రగడ నివాసానికి వెళ్లిన వైసీపీ నేత జక్కంపూడి గణేష్.. ముద్రగడను ఎంపీ, వైసీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ మిథున్ రెడ్డితో ఫోన్ లో మాట్లాడించారు. అయితే, ఇప్పుడు పోటీ చేసే అవకాశం లేకపోయినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరికకు ముద్రగడ ఓకే చెప్పినట్టుగా తెలుస్తోంది. ముద్రగడను పార్టీలోకి ఆహ్వానించారట మిథున్ రెడ్డి.. ఇక, మీరు అడుగుతున్నారా? లేక సీఎం జగన్ అడగమన్నారా? అని మిథున్ రెడ్డిని ప్రశ్నించారట ముద్రగడ.. దీంతో.. సీఎం అడగమన్నారని మిథున్ రెడ్డి సమాధానం చెప్పినట్టుగా చెబుతున్నారు.

## కేంద్రంలో అధికారం ఎవరిది? దక్షిణాది రాష్ట్రాల తీర్పే కీలకం!




న్యూఢిల్లీ,సార్వత్రిక ఎన్నికలలో దక్షిణాదికి ఇప్పటి వరకూ పెద్దగా ప్రాధాన్యత ఉన్నట్లు కనిపించదు. ఎప్పుడో ఎన్టీఆర్ హయాంలో తెలుగుదేశం పార్టీ లోక్ సభలో అత్యధిక స్థానాలు ఉన్న పార్టీగా అవతరించి దాదాపుగా విపక్ష పాత్ర పోషించింది. అయితే అప్పుడు ఉన్నది ఉమ్మడి రాష్ట్రం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 42 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. ఇప్పుడు రాష్ట్ర విభజన తరువాత అవి రెండు రాష్ట్రాల మధ్యా విడిపోయాయి. తెలంగాణలో 17, ఏపీలో పాతిక అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. దీంతో తెలుగు రాష్ట్రాలకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యత తగ్గింది. ఇక దక్షిణాది విషయానికి వస్తే ఇక్కడ చాలా వరకూ ప్రాంతీయ పార్టీల హవా ఉండటంతో సార్వత్రిక ఎన్నికలలో పెద్దగా ప్రాధాన్యత లేకుండా పోయింది. కానీ ఈ సారి అలా కాదు... ఉత్తరాదిన కాంగ్రెస్ బలహీన పడటం, అదే సమయంలో దక్షిణాదిన పుంజుకుంటూ వస్తున్న సంకేతాలు స్పష్టంగా గోచరిస్తున్న నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాలపైనే అందరి దృష్టీ కేంద్రీకృతమై ఉంది.కాంగ్రెస్ ముక్త భారత్ అంటున్న బీజేపీకి ఇప్పుడు దక్షిణాదిలో కాంగ్రెస్ సాధిస్తున్న పట్టును దెబ్బతీయడం ప్రధాన టార్గెట్ గా మారింది. అదే సమయంలో దక్షిణాదిలో పార్టీ బలహీనతను దక్షిణాదిలో అత్యధిక స్థానాలలో విజయం సాధించడం ద్వారా భర్తీ చేసుకుని కేంద్రంలో అధికారం హస్తగతం చేసుకోవడానికి భాగస్వామ్య పక్షాలను ఆకర్షించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ ఉంది. దీంతో సార్వత్రిక ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాలలో ఏ పార్టీకి ఎక్కువ ఆదరణ ఉంటుందన్నదానిపైనే కేంద్రంలో కొలువుదీరబోయే కొత్త ప్రభుత్వం ఏదన్నది తేలే అవకాశాలున్నాయని పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. అందుకే తనకు పట్టు ఉన్న దక్షిణాదిపై సహజంగానే కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారిస్తే.. కాంగ్రెస్ ముక్త భారత్ ను సాకారం చేయలేకపోయినా.. దక్షిణాదిలో ఆ పార్టీ మరింత బలోపేతం కాకుండా చూడటమే లక్ష్యంగా బీజేపీ కూడా ఈ సారి దక్షిణాది రాష్ట్రాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. వాస్తవానికి దక్షిణాదిలో బీజేపీకి కర్నాటకను మినహాయిస్తే చెప్పుకోదగ్గ స్టేక్ లేదు. కేరళ, ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేంద్ర పాలత ప్రాంతం పుదుచ్చేరిలలో ఆ పార్టీ ఉనికి, ఓటు కూడా నామమాత్రమే. ఇటీవలి కాలంలో తెలంగాణలో ఏదో మేరకు బలపడినట్లు కనిపిస్తున్నా.. అధికారంలోకి వచ్చేంత బలం కానీ ఓటు కానీ ఆ పార్టీకి లేదు. ఆయా రాష్ట్రాలలో పొత్తుల ద్వారా ఏవో కొన్ని స్థానాలకు పరిమితమౌతూ వచ్చింది. అటువంటి బీజేపీ ఇప్పుడు తెలంగాణలో ఒంటరి పోరు ద్వారా చెప్పుకోదగ్గ లోక్ సభ స్థానాలను గెలుచుకోగలమన్న ధీమాతో ఉంది. తమిళనాడులో కూడా జయలలిత మరణం తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో డీఎంకేకు ప్రత్యామ్నాయంగా ఎదగాలన్న ప్రయత్నాలు చేస్తున్నది. ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై దూకుడుతో అక్కడ కొద్ది మేరకు బలపడినట్లు కనిపిస్తున్నా, సార్వత్రిక ఎన్నికలలో ఆ పార్టీ పెర్ఫార్మెన్స్ ను చూసిన తరువాతే అక్కడ కమల వికాసం ఏలా ఉందో చెప్పగలం.ఇక ఏపీలో బీజేపీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. సొంతంగా బలోపేతం అవ్వడం సంగతి అటుంచి పొత్తు కుదుర్చుకున్నా భాగస్వామ్య పార్టీల నుంచి ఓటు ట్రాన్స్ ఫర్ అవ్వడం అనుమానమేనని పరిస్థితిలో ఆ పార్టీ ఉంది. ఇక కేరళలో ఇప్పటికీ వామపక్ష ఆధిపత్యమే కొనసాగుతోంది. దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీకి చెప్పుకోదగ్గ బలం ఉన్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది కర్నాటక మాత్రమే. ఆ రాష్ట్రంలో మాత్రమే బీజేపీ సార్వత్రిక ఎన్నికలలో డబుల్ డిజిట్ స్థానాలు దక్కించుకోగలనన్న విశ్వాసంతో ఉంది. కాంగ్రెస్ కు దక్షిణాదిలో పెరుగుతున్న పట్టుకు చెక్ పెట్టడమే లక్ష్యంగా బీజేపీ ప్రత్యేక దృష్టి సారించడంతో ఈసారి సార్వత్రిక ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాలకు ఇంపార్టెన్స్ పెరిగింది. అందరి దృష్టీ ఈ రాష్ట్రాలపైకి మళ్లింది. ప్రతి రాష్ట్రం నుంచీ లోక్ సభలో కనీస ప్రాతినిథ్యం అన్న లక్ష్యంతో బీజేపీ పావులు కదుపుతోంది. మరి దక్షిణాది ఓటర్లు ఏం తీర్పు ఇస్తారన్నది వేచి చూడాల్సిందే.

## డీఎంకే ఎంపీ రాజా వివాదస్పద వ్యాఖ్యలు

చెన్నై/న్యూఢిల్లీ,తమిళనాడుకు చెందిన అధికార డీఎంకే పార్టీ సీనియర్ నేత, ఎంపీ ఏ రాజా తీవ్ర వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ఎన్నడూ ఒక దేశం కాదని, అది ఒక ఉపఖండం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. మరోవైపు జై శ్రీరామ్, భారతమాత అనే బీజేపీ సిద్ధాంతాలను తమిళనాడు ఎన్నటికీ అంగీకరించబోదని చెప్పారు. రాజా వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. రాజాను వెంటనే అరెస్టు డిమాండ్ చేసింది. డీకే నేతలు వరుసగా విద్వేష వ్యాఖ్యలు, భారత్ గుర్తింపును కించపరచడం, భారత విశ్వాసాలను, హిందూ దేవతలను బహిరంగంగా అవమానించడం వారి అజెండాగా మారిందని మండిపడింది. మరోవైపు రాజా వ్యాఖ్యలతో ఏకీభవించడం లేదని, ఎవరైనా మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాల్సిన అవసరం ఉన్నదని కాంగ్రెస్ని పేర్కొన్నారు.మధురైలో మంగళవారం జరిగిన ఓ సమావేశంలో రాజా మాట్లాడిన వీడియో వైరల్గా మారింది. భారత్ ఎన్నడూ ఒక దేశంగా లేదని, వివిధ ఆచారాలు, సంస్కృతులతో కూడిన ఒక ఉపఖండమని అన్నారు. 'ఒక దేశం అంటే ఒక భాష, ఒక సంప్రదాయం, ఒక సంస్కృతి ఉంటుంది. అలాంటి లక్షణాలు ఏదైనా ఒక దేశం అవుతుంది' అని ఉంటే. 'భారత్ ఒక ఉపఖండం. ఎందుకంటే తమిళం అనేది ఒక జాతి, ఒక దేశం. అదేవిధంగా మలయాళం అనేది ఒక భాష, ఒక జాతి, ఒక దేశం. ఒరియా కూడా ఒక జాతి, ఒక భాష, ఒక దేశం. జాతీయ జాతులన్నీ కలిసి భారత్ను ఇలాంటి ఏర్పాటు చేశాయి. కాబట్టి భారత్ ఒక దేశం కాదు, ఉపఖండం' అని రాజా పేర్కొన్నారు. తమిళనాడు, కేరళ, ఢిల్లీ, ఒడిశా వంటి ప్రాంతాలు స్థానిక సంస్కృతులను కలిగి ఉన్నాయని అన్నారు. 'మణిపూర్లో కుక్క మాంసం తినడం ఒక స్థానిక సాంస్కృతిక అంశం. కశ్మీర్లో కూడా ఒక సంస్కృతి ఉంటుంది. ప్రతి ఒక్క సంస్కృతిని గుర్తించాలి. ఒక కమ్యూనిటీ బీఫ్ తింటే, దాన్ని కూడా గుర్తించాలి. అందులో మీ సమస్య ఏంటి? మిమ్మల్ని తినమని అడిగారా? కావున అది వైవిధ్యతలో ఐక్యత. మనలో ఉన్న భిన్నత్వాలను గుర్తించాల్సిన అవసరం ఉంది' అని రాజా తెలియజేసారు.

భారతదేశం కూడా ఉండదు!

లోక్సభ తర్వాత ఎన్నికల తర్వాత తమిళనాడులో ప్రధాని మోదీ చెబుతున్నారని, అలాంటప్పుడు భారతదేశం కూడా ఉండదని రాజా అన్నారు. తాను ఇలా ఎందుకు చెబుతున్నానంటే 'వారు(బీజేపీ) రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. మీరు మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం ఉండదు. దేశంలో రాజ్యాంగం లేకుంటే భారతదేశం కూడా ఉండదు. భారతదేశం లేకుంటే, తమిళనాడు రాష్ట్రం తమిళనాడుగా ఉండదు. మేం విడిపోతాం. భారతదేశానికి ఇది కావాలా?' అంటూ రాజా మాట్లాడారు.



డీఎంకే నేతల వరుస విద్వేష వ్యాఖ్యలు

డీఎంకే నేత రాజా వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ తీవ్రంగా స్పందించారు. ఇది మావోయిస్టు సిద్ధాంతమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజా వ్యాఖ్యలు సరైనవేనని అనుకుంటున్నారా? అని ఆ పార్టీ మిత్రపక్ష కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్, ఖర్గేలను ప్రశ్నించారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని గతంలో డీఎంకే మంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యానించారని, ఇప్పుడు రాజా తన వ్యాఖ్యల ద్వారా దేశ విభజనకు పిలుపునిచ్చారని బీజేపీ ఐటీ ఇన్చార్జి అమిత్ మాలవీయ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజా వ్యాఖ్యలపై కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నేతలు ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. రాజాను అరెస్టు చేశారు తమిళనాడు బీజేపీ అధికార ప్రతినిధి నారాయణ్ సీఎం స్టాలిన్ను డిమాండ్ చేశారు. రాజా వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ స్పందిస్తూ రాజా వ్యాఖ్యలను 100 శాతం అంగీకరించబోమని, ఖండిస్తున్నామని ప్రకటించారు. రాముడు అందరి వాడని, కులమతాలు, ప్రాంతాలకు అతీతుడని మీడియాతో మాట్లాడుతూ అన్నారు.

రామాయణం, రాముడు తెలియదు

రాజా తన ప్రసంగంలో రాముడు, భారతమాత గురించి కూడా వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. 'వారు(బీజేపీ) చెబుతున్నట్టుగా.. మీరు ఇది దేవుడని, ఇది జై శ్రీరామ్ అని, ఇది భారత్మాతాకీ జై అని చెబితే, మేము కానీ, తమిళనాడు గానీ భారతమాత, జైశ్రీరామ్ను ఆమోదించబోం' అని అన్నారు. 'రాముడికి శత్రువు ఎవరు? సీతతో కలిసి రాముడు అడవులకు వెళ్లాడని మా తమిళ్ టీచర్ చెప్పారు. అతను వేటగాడిని అంగీకరించాడు. సుగ్రీవుడు, విభీషణుడులను సోదరులుగా అంగీకరించాడు. అక్కడ కులం, మతం లేదు. నాకు రామాయణం లేదా రాముడు తెలియదు. నేను దానిని నమ్మను' అని రాజా తెలియజేసారు.

## లబ్ధిదారులకు జీరో బిల్లులు అందించిన సీతక్క

ములుగు: ప్రతి గ్యారంటీ నిర్వహణ తప్పనిసరిగా నిర్వహిస్తున్న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలు తప్పనిసరిగా అమలులోకి వచ్చాయి, మరో రెండు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. ములుగు జిల్లా ఆసుపత్రిని సఫాయి కాలనీలో గృహజ్యోతి ప్రారంభించి లబ్ధిదారులకు మంత్రి సీత జీరో బిల్లు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.సఫాయి నగర్లో నివాసం ఉంటున్న జన్ను స్వరూప సర్వీస్ కనెక్షన్ నెం: 10701-03583 వినియోగించిన యూనిట్లు: 128, మొత్తం: రూ 608 కాగా బి కొమ్మురైజ్ సర్వీస్ కనెక్షన్ నెం: 10701-02038 వినియోగించిన యూనిట్లు: 60, మొత్తం: రూ 233 రూపాయలుగా వచ్చాయి. గృహ జ్యోతి క్రింద కరెంట్ బిల్ ప్రభుత్వం చెల్లించి జీరో బిల్లు వారికి అందించడం జరిగింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేస్తామని సీతక్క పేర్కొన్నారు.మహాలక్ష్మి ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి బస్సు 5



లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం ద్వారా వేల మందికి లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. గత ప్రభుత్వాలు అవలంబించిన ఆర్థిక విధానం వల్ల మన ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిందని, దానిని సరిచేస్తూ ఒక్కో ఆధారాన్ని అమలు చేస్తున్నామని సీతక్క వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఎఇ మల్లుర్, డిఇ నాగేశ్వర రావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నిర్వహించారు.

## వారికోసమే కొత్త స్నేహం చేస్తున్న కేసీఆర్



హైదరాబాద్,వారికోసమే కొత్త స్నేహం చేస్తున్న కేసీఆర్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీయార్ భయపడుతున్నారా ? పార్టీలో జరుగుతున్న తాజా డెవలప్మెంట్లను చూస్తుంటే అందరిలోనూ ఇదే అనుమానాలు పెరిగిపోతున్నాయి. కారణం సడెన్ గా బీఎస్పీతో కేసీయార్ పొత్తు పెట్టుకోవటమే. రెండురోజుల క్రితం వరకు కూడా కాంగ్రెస్ పైన జనాల్లో బాగా వ్యతిరేకత పెరిగిపోయిందని పార్టీ సమీక్షల్లో చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని పదేపదే చెప్పారు. కేసీయార్ చెప్పిందంతా నిజమే అయితే మరి బీఎస్పీతో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏమొచ్చింది ? ఒకవైపు బీఆర్ఎస్ తరపున పోటీ చేయబోయే అభ్యర్థులు ఉన్నారు. మరోవైపు బీఎస్పీతో పొత్తు పెట్టుకున్నారు. ఇప్పటికే ఆరుగురు అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. మరో 11 నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించారు. ఇందులో సిట్టింగుల్లో ఎంతమందికి టికెట్లిస్తారో తెలీదు. ఈ నేపధ్యంలో సడెన్ గా కేసీయార్ తో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ అయ్యారు. వీళ్ళమధ్య పొత్తుకుదిరింది. పార్టీవర్గాల సమాచారం ప్రకారం ఆర్ ఎస్ ప్రవీణ్ మహబూబ్ నగర్ హైదరాబాద్ కర్నూలు ఎంపీగా పోటీ చేయబోతున్నట్లు సమాచారం. పొత్తు ఫైనల్ చేయడానికి కేసీయార్ తొందరలో ఉత్తర ప్రదేశ్ కు వెళ్ళి బీఎస్పీ అధినేత్రి మాయావతితో భేటీ అవటానికి రెడీ అయ్యారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం చూస్తే బీఎస్పీకి ఒకటి లేదా రెండు పార్లమెంటు సీట్లను కేసీయార్ కేటాయించే అవకాశం ఉంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సరళిని దృష్టిలో పెట్టుకునే బీఎస్పీతో పొత్తుకు కేసీయార్ రెడీ అయినట్లు అర్ధమవుతోంది. ఎలాగంటే మొత్తం 19 సీట్లలో బీఆర్ఎస్ గెలిచింది మూడు సీట్లు అలంపూర్, స్టేషన్ ఘన్ పూర్, చేవెళ్ళ స్థానాల్లో మాత్రమే. అంటే 19 ఎస్సీ సీట్లలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గెలిచింది కేవలం మూడు సీట్లు మాత్రమే అంటే ఎంతటి పూర్ రిజల్ట్తో అర్ధమవుతోంది. అందుకే ఎస్సీ ఓట్లను మళ్లీ తిరిగి బీఆర్ఎస్ వైపు మళ్లించుకోవటంలో భాగాంగానే బీఎస్పీతో పొత్తు పెట్టుకున్నట్లున్నారు. లేకపోతే ఎస్సీ ఓట్లు, సీట్లన్నీ కాంగ్రెస్ ఖాతా పడతా యనే టెన్షన్ పెరిగిపోతోంది. కాంగ్రెస్ కు ఎస్సీ ఓట్లు పడకుండా అడ్డుకోవాలన్నదే కేసీయార్ వ్యూహంగా కనబడుతోంది. చివరకు ఏమవుతుందో చూడాలి.

## కారు - ఏనుగు పొత్తు ఫలించేనా..?



హైదరాబాద్, తెలంగాణ రాజకీయాల్లో కొత్త పొత్తు పొడిచింది. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాయి. మంగళవారం హైదరాబాద్లోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మధ్య జరిగిన భేటీలో ఈ విషయం ఖరారైంది. తమ పార్టీ అధినేత్రి మాయావతితో మాట్లాడిన తర్వాత సీట్ల పంపకాలపై మరింత స్పష్టత వస్తుందని ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. తమ పొత్తును తెలంగాణ ప్రజలు స్వాగతిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలతో దేశంలోని వ్యవస్థలకు ముప్పు ఏర్పడిందని, వాటిని నిరోధించేందుకే బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తు అవసరమైందని ఆయన వివరించారు.అటు కేసీఆర్ దీనిపై మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ రాష్ట్రంలో ఎక్కడైనా పోటీ చేయొచ్చని తెలిపారు. అవసరమైతే ఆయనను జనరల్ సీటు నుంచి కూడా బరిలో దించుతామని సంకేతాలిచ్చారు. నాగర్ కర్నూల్ లోక్సభ సీటు పరిధిలోని ఆలంపూర్ ప్రవీణ్ స్వస్థలం. దీంతో ఆయన నాగర్ కర్నూలు నుంచి పోటీకి దిగుతారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల అక్కడ సిట్టింగ్ బీఆర్ఎస్ ఎంపీ రాములు, కమల తీర్థం పుచ్చుకోగా, ఆయన కుమారుడు భరత్కు బీజేపీ సీటిచ్చింది. దీంతో ప్రవీణ్ అక్కడి నుంచే బరిలో దిగొచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.తాజా తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 39.4% ఓట్లు, బీఆర్ఎస్కి 37.35% ఓట్లు, బీజేపీకి 13.9% ఓట్లు, ఎంఐఎంకి 2.22% ఓట్లు రాగా బీఎస్పీకి 1.37% ఓట్లు వచ్చాయి. విపక్షానికి పరిమితమైన నాటి నుంచి గులాబీ పార్టీ నుంచి కాంగ్రెస్లోకి వలసలు భారీగా పెరిగాయి. కేవలం 3 నెలలు పూర్తి కాకముందే.. నేతలంతా కారు దిగి పోవటంతో లోక్సభ ఎన్నికల నాటికి తెలంగాణలో కాంగ్రెస్ - బీజేపీల మధ్యే పోరు అన్నట్లుగా పరిస్థితి తలెత్తే వాతావరణం నెలకొంది. ఈ పరిస్థితిని నివారించటానికి కేసీఆర్ ఒక మెట్టు దిగి బీఎస్పీతో చేయి కలిపారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.అయితే, వీరి మధ్య ముందునుంచే అవగాహన ఉందనేది మరికొందరి వాదన. గతంలో ఉద్యోగ బాధ్యతల నుంచి తప్పుకునే క్రమంలో ఆయన చేసిన రాజీనామాను నాటి కేసీఆర్ ప్రభుత్వం వెంటనే ఆమోదించటం, ఎన్నికల ప్రచారంలో ప్రవీణ్ కుమార్ మీద ఎలాంటి వ్యాఖ్యలూ చేయకపోవటమే దీనికి ఉదాహరణ అనీ, గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకునేందుకే బీఎస్పీ రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులను బరిలో దించిందని వారు గుర్తు చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ పొత్తును రెండు పార్టీలూ ఎలా ముందుకు పోతాయో వేచి చూడాల్సిందే.

## ప్రియాంకా గాంధీజీ రాయ్‌బరేలీ పిలుస్తోంది రండి..

న్యూఢిల్లీ,ఉత్తరప్రదేశ్లోని రాయ్బరేలీ లోక్సభ స్థానం 1950ల నుంచి కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉంది. నాటి నుంచి నేటి వరకు ఒక్క 1977, 1996, 1998 మినహా ప్రతిసారి కాంగ్రెస్ అభ్యర్థే విజయం సాధిస్తూ వస్తున్నారు. 1977లో జనతాపార్టీకి చెందిన రాజ్ నారాయణ్, 1996, 1998లో బీజేపీకి చెందిన అశోక్సింగ్ విజయం సాధించారు.ఇక 2004 నుంచి వరుసగా ఐదుసార్లు సోనియాగాంధీ అక్కడి నుంచి గెలిచారు. అయితే ఈసారి సోనియాగాంధీ రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉంది. దాంతో రాయ్బరేలిలో ఎవరు పోటీ చేస్తారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సోనియాగాంధీ కుమార్తె ప్రియాంకాగాంధీ ఈసారి రాయ్బరేలి నుంచి బరిలో దిగుతారనే ఊహా గానాలు కూడా వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలోని ప్రియాంకాగాంధీ అభిమానులు ఆమెను నియోజకవర్గానికి ఆహ్వానిస్తూ పోస్టర్లు వేశారు. ప్రియాంకా గాంధీజీ రాయ్బరేలీ పిలుస్తోంది రండి అంటూ పోస్టర్లు అంటించారు. 'ప్రియాంకా గాంధీజీ రాయ్బరేలీ పిలుస్తోంది. దయచేసి రండి. కాంగ్రెస్ను ముందుకు నడిపించండి' అనే టెక్స్టతోపాటు సోనియా గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ల ఫోటోలతో కూడిన పోస్టర్లు నియోజక



వర్గంలో ప్రత్యక్షమయ్యాయి.రాయ్బరేలీకి గతంలో మాజీ ప్రధాని, దివంగత ఇందిర కూడా ప్రముఖ పాత్ర వహించారు. 2019 ఎన్నికల్లో దేశంలో మోదీ ప్రభంజనంతో అమేథీలో రాహుల్గాంధీ ఓడిపోయినా, దేశవ్యాప్తంగా కాంగ్రెస్కు తీవ్ర ప్రతికూలతలు ఎదురైనా.. రాయబరేలీలో మాత్రం కాంగ్రెస్ తట్టుకొని నిలబడింది. సోనియాగాంధీ వరుసగా ఐదోసారి విజయం సాధించారు.

## సంపాదకీయం

గురువారం 07-03-2024

# తప్పుచేసిన వారే అరచిగీపెడతారు !

నోరున్నోడిదే ఊరు..బడితె ఉన్నోడిదే బర్రె..ఈ సామెత బీఆర్ఎస్‌కు బాగా సరిపోతుంది. నోరు పెద్దది చేయడం ద్వారా పదేళ్ల పాపాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది. తప్పుచేసిన వాళ్లే గాయ్ గాయ్ చేస్తారు. అరిచి గీపెడతారు. పెడబొబ్బలు పెడతారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు అదే చేస్తున్నారు. ఇంతకాలం తమదే అధికారం అనుకున్నారు. జీవితాంతం తామే అధికారంలో ఉంటామని అనుకున్నారు. తండ్రి తరవాత తనయుడే సిఎం అవుతాడని భావించారు. గడీల రాజ్యం నెలకొల్పి దానిని కొనసాగిద్దా మనుకున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల దెబ్బతో ..ఓటమిని తట్టుకోలేక పోతున్నారు. అందుకే ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. తెలంగాణను అప్పులకుప్ప చేసి, దోపిడీకి తెరలేపి, సర్వనాశనం చేసిన వారే ఇవాళ..నోరు పెద్దది చేస్తున్నారు. అప్పులపై ప్రశ్నలకు సమాధానం లేదు. కాళేశ్వరం అవినీతిపైనా సమాధానం లేదు. ధరణి అక్రమాలపై నోరు మెదపరు. ప్రభుత్వ భూముల మాయంపైనా జవాబు చెప్పారు. నాటి ఎమ్మెల్యేలు, మంత్రుల భూ దందాలపైనా నోరువిప్పరు. ఇదంతా ఎందుకంటే ఎక్కడ తమ పునాదులు కదులుతాయోనన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే ఎదురుదాడి దిగుతున్నారు. ఈ సమాధానాలు పక్కన పెట్టి జీతాలు ఇవ్వడం లేదంటారు. సకాలంలో నీళ్లు రావడం లేదంటారు. అప్పుడే కరెంట్ పోయిందని అంటారు. ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారని అంటారు. ఇవన్నీ అడిగితే..వీటిపై ఎదురు తడాడి చేస్తే..కాంగ్రెస్ సమాధానం చెప్పలేదని అనుకుంటున్నారు. అందుకే ఓ క్రమపద్దతిలో గత మూడు నెలలుగా ఎదురుదాడితో బీఆర్ఎస్ ముఖ్యులు ముందుకు సాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో తెలంగాణలో బిఆర్ఎస్ ఉనికి కోల్పోవడం ఖాయమని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్, బిజెపిలకన్నా ఎక్కువగా ఒత్తిడికి గురవుతోంది. భారత రాష్ట్ర సమితి. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లో మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఎదుర్కోవాల్సి రావడం..అవినీతి, అక్రమాలు పాపాలు వెన్నాడడంతో పాటు, ప్రజల్లో ప్రాభవం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నారు. అధికారంలో ఉండగా ప్రజలను ఎందుకు కలవాలన్న వారే ఇప్పుడు నా ప్రజలు అంటూ బయలుదేరారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. మరో వైపు పోటీకి సిద్ధంగా లేని పార్టీ నేతలు, బలమైన అభ్యర్థుల్ని ఎంపిక చేసుకోవ దానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోవడం ..మరితం టెన్షన్‌కు గురి చేస్తున్నాయి. ఈ సమయంలో బలంగా ప్రజల్లోకి వెళ్లడానికి ఓ అజెండా కూడా కరవైంది. దీనికితోడు కాళేశ్వరం పాపాలను నిత్యం ప్రశ్నిస్తున్నారు. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించడంతో బాగుండదని అనుకున్నారో ఏమో...ఇప్పుడు మేడిగడ్డ అంటూ బయలుదేరారు. మొన్నటికి మొన్న మేడిగడ్డకు కాకపోతే బొందలగడ్డకు వెళ్లండని అక్కసు వెళ్లగక్కిన కెసిఆర్ ఇప్పుడు అదే మేడిగడ్డకు తన తనయుడి సారథ్యంలో పటాలాన్ని పంపుతున్నారు. ఇదంతా కూడా దిగుజారుడు పథకంలో భాగం తప్ప మరోటి కాదు. ఇలాచేస్తే ప్రజల్లో ఇమేజ్ పెంచు కోవచ్చు... కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టవచ్చన్న భావన కావచ్చు. తెలంగాణ ఉద్యమంలో కీలకమైన నీళ్ల అజెండాతోనే మళ్లీ వెళ్లాలని.. కాళేశ్వరం విషయంలో తాము చేసిన కృషిని తక్కువ చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించడం కూడా కావచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానేతెలంగాణ ఉద్యమ నాటి నినాదం మరోమారు తెరపైకి వచ్చింది. ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు నినాదం ఇప్పుడు మార్మోగుతోం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్దం కావొస్తున్నా ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు సాకారం కాలేదన్నది జగమెరిగిన సత్యం. ఎందుకంటే కెసిఆర్ పాలనలో కాళేశ్వరం కట్టి నీటి సమస్య తీరిందన్నారు. లక్షా నలభైవేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. తెలంగాణ ప్రజలు అంతా ధనవంతులయ్యారని, ఎకరా భూమి ఎక్కడా 30 లక్షలకు తక్కువ లేదని నమ్మ బలికారు. ఇలా ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చామని పదేళ్లుగా ప్రచారంలో ప్రజలను ముంచారు. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై కాంగ్రెస్ బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడంతో పదేళ్ల అధికార మత్తులో ఉన్నవారి కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు నల్గొండలో ఓ సభ పెట్టి కాంగ్రెస్‌ను విమర్శించే పనిచేపట్టింది. ఇప్పుడు చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది.పార్లమెంటు ఎన్నికలు జరగబోతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ కనీసం ఓ రెండు సీట్లయినా గెలవకుంటే ..ఇక ఆ పార్టీ లేచి నిలబడదు. అందుకే ప్రాజెక్టుల సందర్శన పేరిట ప్రజాక్షేత్రంలోకి దిగడంలో రాజకీయం చేస్తోంది. గతంలో అధికారంలో ఉండగా మేడిగడ్డకు ఒక్కరిని కూడా పోకుండా పోలీసులను కాపలా పెట్టింది. బహుశా ఎన్నికలయ్యేంత వరకు ఈ కార్యాచరణ కొనసాగుతుందని అంచనా. కాళేశ్వరంప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ ఎన్నికలకు ముందు కుంగిపోయిన విషయం వెలుగు చూసింది. అప్పటినుంచి రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టేందుకు అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేసింది. 'కాళేశ్వరం ఓ విఫల ప్రాజెక్టుగా ఎత్తిచూపింది. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని తెలంగాణ ప్రజానీకానికి తెలియచేసింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి.. బ్యారేజీలోని లోపాలను ఎత్తిచూపారు. ఆనాడు రమ్మని బిఆర్ఎస్‌కు ఆహ్వానం పలికినా తిరస్కరించిన వారు ఇప్పుడు అదే మేడిగడ్డకు వెళ్లడం రాజకీయయాత్ర కాక మరోటి కాదు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తే ఉంటారు..లేకుంటే కాంగ్రెస్‌లో కలసిపోతారు. రాజకీయ అవినీతికి పాల్పడే పార్టీలను ప్రజలు ఎప్పటికప్పుడు గుర్తించి వాతు పెడితేనే మరోమారు ఇలాంటి అక్రమాలకు తావుండదని గుర్తించాలి.

# అన్ని పంటలకూ,అన్ని కాలాల్లో ఎంఎస్‌పి



మార్కెట్లోకి వచ్చిన ప్రతి పంటనూ, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేయదు. ప్రభుత్వానికి అవసరమైనంత వరకు మద్దతు ధరకు కొంటుంది. మిగిలిన పంటను మార్కెట్ శక్తులే కొంటాయి. ప్రభుత్వం చట్టం చేయకపోతే మార్కెట్ శక్తులు సిండికేట్‌గా మారి ధరను పతనం చేస్తుంది. అనంతరం కృత్రిమ డిమాండ్ సృష్టించి%ా% అవే అధిక ధరలకు ప్రజలకు అందుతాయి. కనీస మద్దతు ధరల చట్టం లేకపోతే రైతుకూ, వినియోగదారుడికీ ఇద్దరికీ నష్టమే.పం జాబ్, హర్యానా రైతులు ఈ నెల 13 నుండి ఢిల్లీ శింబు సరిహద్దు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. 2021లో ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని రైతులు కోరుతున్నారు. రైతు ఉద్యమం మీద అనేకమంది మేధావులు రకరకాల ప్రశ్నలతో, సందేహాలతో, ప్రజల్లో పొరపాటు అభిప్రాయాలు కలిగిస్తున్నారు. డాఎం స్వామినాథన్ కమీషన్ ప్రకారం%ా%23 పంటలకు కనీస మద్దతు ధర సి2ం50 శాతం ప్రకారం రైతులు అడుగుతున్నారు. మోడీ ప్రధాని కాకముందే ఎన్నో సభల్లో మాట్లాడుతూ.. 'స్వామినాథన్ కమీషన్ నియంత్రణలను కాంగ్రెస్ అమలు చేయలేకపోయింది. అధికారంలోకి వచ్చాక మేము అమలు చేసి తీరుతాం' అని హామీ ఇచ్చారు. ప్రధాని అయ్యాక కనీస మద్దతు ధర (ఎమ్ఎస్‌పి) అమలు చేయలేదు. పైగా తమ ప్రభుత్వం ఎమ్మెస్పిని అమలు చేయలేదని సుప్రీంకోర్టుకు రాతపూర్వక అఫిడవిట్ ఇచ్చారు. 2020లో 13 నెలలకు పైగా జరిగిన ఆందోళన అనంతరం ప్రధాని ప్రజలకు క్షమాపణ చెప్పారు. కనీస మద్దతు ధరలు అమలు చెప్పడమేగాక%ా%మరోసారి హామీ హామీలు ఇచ్చారు. వీటిలో ఏ ఒక్కటీ అమలు కాలేదు. దీంతో రైతు ఉద్యమం మళ్లీ.

### మద్దతు ధర ఇస్తే అభివృద్ధి అటకెక్కుతుందట !

కనీస మద్దతు ధర 23 పంటలకు ఇవ్వాలంటే రూ.10 లక్షల కోట్ల నుండి రూ.17 లక్షల కోట్లు అవసరమవుతాయని కొంతమంది మేధావులు తప్పుడు లెక్కలతో ప్రచారం చేస్తున్నారు. ఇది అమలు చేస్తే నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయని, ద్రవ్యోల్బణం పెరుగుతుందని, విద్య, వైద్యం, అభివృద్ధి, దెబ్బ తింటుందని అంటున్నారు. ఇవేమీ వాస్తవం కాదు. ఆర్థికవేత్త క్రిసిల్ అంచనా ప్రకారం%ా%రూ.21 వేల కోట్లు వెచ్చిస్తే భారత రైతాంగం మొత్తానికి కనీస మద్దతు ధరలు ఇవ్వగలమని చెప్తున్నారు. మన ప్రధాని 55 నెలల్లో 92 దేశాల పర్యటనకుగానూ భారత ప్రభుత్వం రూ.254 కోట్లు ఖర్చు పెట్టింది. ప్రధాని కోట్ల దుస్తుల కోసం రూ.100 పైనే ఖర్చు పెట్టింది. మేధావులు ఈ ఖర్చు గురించి మాత్రం మాట్లాడరు. రైతాంగంపై ఖర్చు పెట్టే విషయంపైన దుష్ప్రచారం చేస్తారు. మార్కెట్లోకి వచ్చిన ప్రతి పంటనూ, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేయదు. ప్రభుత్వానికి అవసరమైనంత వరకు మద్దతు ధరకు కొంటుంది. మిగిలిన పంటను మార్కెట్ శక్తులే కొంటాయి. ప్రభుత్వం చట్టం చేయకపోతే మార్కెట్ శక్తులు సిండికేట్‌గా మారి ధరను పతనం చేస్తుంది. అనంతరం కృత్రిమ డిమాండ్ సృష్టించి%ా%అవే అధిక ధరలకు ప్రజలకు అమ్ముతాయి. కనీస మద్దతు ధరల చట్టం లేకపోతే రైతుకూ, వినియోగదారుడికీ ఇద్దరికీ నష్టమే.

### కారుచౌకగా కొని.. నషాళానికంటే ధరకు...

కిన్నో పండును రైతు నుండి 5 రూపాయలకు కొని సూపర్ మార్కెట్లు అదే పండును రూ.50కి అమ్ముతున్నాయి. కనీస మద్దతు ధర చట్టం లేదు కాబట్టి అతి తక్కువ ధరకు కొని 10 రెట్లు పెంచి దళారులు అమ్ముకుంటున్నారు. బస్తా ధాన్యం రూ. 1600 పెట్టి కొంటే కిలో బియ్యం రూ.28కి అమ్మవచ్చు. ప్రస్తుతం బియ్యం కిలో రూ.60 ఉంది. ధాన్యాన్ని కేంద్రం ప్రకటించిన మద్దతు ధర రూ.2,183 పెట్టి కొనడం లేదు. కేజీ బియ్యం రూ.28కి అమ్మడంలేదు. బీహార్‌లో మార్కెటింగ్ వ్యవస్థ ఎప్పుడో దెబ్బతింది. అక్కడ పంటలకు ధరలు తక్కువగా వస్తున్నాయి. వరికి కేంద్ర ప్రభుత్వం క్వింటాకు రూ.2,183 మద్దతు ధర ప్రకటించింది. స్వామినాథన్ కమిటీ ప్రమాణ ప్రకారమైతే వారికి క్వింటాకు రూ.2,838 రావాల్సి ఉంది. బీహార్‌లో మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం వల్ల క్వింటా వడ్లను రూ.1200కి అంతకంటే తక్కువ కొని..అదే వ్యాపారులు పంజాబ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు తరలించి రూ.2,183 మద్దతు ధర పొందుతున్నారు. అలాగే గోధుమలకు కేంద్ర ప్రభుత్వం రూ.2,125 మద్దతు ధర ప్రకటించింది. మార్కెట్లో దళారులు రూ.1800 కంటే తక్కువ ధరకు కొంటున్నారు. దీన్నిబట్టే దళారులు ఏ విధంగా దోచుకుంటున్నారో గమనించవచ్చు. మార్కెట్లో డిమాండు- సరఫరాను బట్టి ధరల్లో మార్పులు వస్తాయి. దానిని కనీస మద్దతు ధరల చట్టం ద్వారా కట్టడి చేయవచ్చు.

### అటకెక్కిన నివేదికలు

14 శాతం మంది రైతులు కనీస మద్దతు ధర పొందేందుకు పార్లమెంట్‌లో ప్రభుత్వం చెప్పింది. ఆరు శాతం మంది రైతులే ఎంఎస్‌పి పొందేందుకు శాంత కుమార్ కమిటీ చెప్పింది. చాలా తక్కువ మంది రైతాంగం మద్దతు ధరలు పొందుతున్నారు కనుక అసలు మద్దతు ధర వ్యవస్థనే రద్దు చేద్దామని కొందరు ప్రతిపాదిస్తున్నారు. ఇది అత్యంత దుర్మార్గమైన విషయం. పార్లమెంట్ లెక్కలే తీసుకుంటే 86 శాతం మంది రైతుల మద్దతు ధరలు పొందలేక నష్టపోతున్నారు. మార్కెట్ శక్తుల మీద ఆధారపడుతున్నారు. తీవ్రంగా దోపిడీకి గురవుతున్నారు. పంట ఉత్పత్తి ఖర్చులు, పంట పంటకూ, ఉత్పత్తి ప్రాంతానికీ అందుబాటులో ఉంటుంది కాబట్టి..అన్ని పంటలకు అన్ని ప్రాంతాలకూ కనీస మద్దతు ధరలు నిర్ణయించడం, చట్టం చేయడం కష్టంగా ఉంటుందన్నారు. 1980లో పంజాబ్‌కు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త ఎస్ఎస్ జోహల్ పంటల వైవిధ్యం మీద రిపోర్టును అందించారు. ప్రధాని ఆర్థిక సలహాదారు డాక్టర్ అరవింద సుబ్రమణ్యన్ అపరాల మీద 2016లో నివేదిక ఇచ్చారు. ఈ కమిటీల రిపోర్టులను అటకెక్కించారు. ఉత్పత్తి ఖర్చులు మరీ ఎక్కువగా వున్న చోట రాష్ట్ర ప్రభుత్వం కొంత భరించింది, అందుచేత రైతులకు కనీస మద్దతు ధర ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేరళ, చత్తీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధరను అందించడానికి గాను%ా%ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కొంత బోనస్‌గా ప్రకటించి రైతులకు అందిస్తున్నాయి.

### మన దేశంలో సబ్సిడీలు చాలా తక్కువ

స్పెయిన్ దేశంలో కనీస మద్దతు ధరల చట్టం ఉంది. అక్కడ అన్ని పంటలు కనీస మద్దతు ధర కంటే తక్కువగా కొనకుండా చట్టం ఉంది. ఆయా దేశాలు రైతుల కోసం ఇతోధికంగా సబ్సిడీలు ఇస్తున్నారు. అమెరికాలో ఏడాదికి రైతుకు రూ.79 లక్షలు సబ్సిడీ రూపంలో ఇస్తున్నారు. యూరోప్‌లో 100 బిలియన్ డాలర్లు సబ్సిడీగా ఇస్తున్నారు. మన దేశంలో కొద్దిమంది రైతులకు మాత్రమే రూ.6 వేలు నగదు సబ్సిడీగా ఇస్తున్నారు. అదీ రకరకాల ఆంక్షలు పెట్టి. లబ్ధిదారుల సంఖ్యను క్రమంగా తగ్గిస్తున్నారు. స్వామినాథన్ చెప్పినట్లు... మద్దతు ధరల ధరలకు 50 శాతం అదనంగా ఇవ్వాల్సిందేనా అనే ప్రశ్న వస్తోంది. ఐదు లేదా పదిని తగ్గించుకోవచ్చు కదా అనే వాదనలూ. జాతీయ వ్యవసాయ విశ్లేషకులు దేవేంద్ర శర్మ చెబుతున్నది ఏమంటే.. మందుల కంపెనీలు 500 శాతం లాభాలు పోగేసుకుంటే అభ్యంతరం చెప్పడం లేదు. ఇతర పరిశ్రమలూ వంద నుంచి 500 శాతం వరకు లాభాలు ఆర్జిస్తున్నాయి. అలాంటప్పుడు రైతుల ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం అదనంగా ఇవ్వడంలో తప్పేముంది?

### రైతు సగటు కుటుంబ ఆదాయం హీనం

భారతీయ రైతు సగటు కుటుంబ ఆదాయం నెలకు రూ.10,218. తన కుటుంబంలోని ఇతర సభ్యులు చేసే ఇతర వృత్తుల ఆదాయమూ కలిపి ఉంది. ఒక జాతీయ సర్వే రిపోర్టు ప్రకారం%ా%17 రాష్ట్రాల్లో సర్వే చేస్తే కేవలం వ్యవసాయం ద్వారా ఒక్కో రైతు కుటుంబానికి నెలకు వస్తున్న ఆదాయం రూ.1700. ఈ సర్వే ప్రకారం దేశంలో సగానికి పైగా రైతులు నెలకు రూ.1700 మాత్రమే పొందుతున్నారు. అంటే రోజుకు సుమారుగా రూ.27 ఆదాయంతో భారతీయ రైతు కుటుంబాలు జీవిస్తున్నాయి. ఇది ఎంత చిన్న మొత్తం? రైతు కుటుంబాలు ఎలా బతుకుతాయి? పరిశీలించాల్సిన అవసరం సమాజం మీద ఉంది. ప్రభుత్వాలు 'హరిత విప్లవం', 'నీలి విప్లవం' అంటూ ఉత్పత్తినీ ఉత్పాదకతను పెంచడానికి ప్రణాళికలు వేశాయి, రైతుల సంక్షేమం కోసం, వారి మెరుగైన జీవితం కోసం ఏ ప్రణాళికలూ వేయలేకపోయాయి.

### కార్పొరేట్లకు రుణమాఫీ చేసినప్పుడు గుర్తురాదా

ధరలు అమలు చేస్తే దేశంలో 80 కోట్ల మంది ప్రజలకు ఇస్తున్న సబ్సిడీలు భారమవుతున్నాయి కదా అంటున్నారు కొందరు. వారందరికీ పంటలు పండించేది రైతులే. నిజానికి దేశ జనాభాలో రైతుల అంతర్భాగంగా ఉన్నారని గుర్తించాలి. నగదు బదిలీ లేదా కనీస ధర ఏదో ఒకటి అమలు చేస్తే కదా అంటే రెండూ కావాలంటున్నారు దేవేంద్ర శర్మ. ఇలా విద్యా చేస్తే, వైద్యం, అభివృద్ధికి ఆటంకం అవుతుందనే వారు, పురాతన భావాలతో బతికేవారు ఈ కాలానికి అనుగుణంగా మారాలంటారాయన. పరిశ్రమలు తమ వ్యక్తిగత లాభాల కోసం నడుపుతున్నారు. దేశ రైతులు అన్నం పెట్టడానికి వ్యవసాయం చేస్తున్నారు. బడా ఆఫర్ కంపెనీలకు రూ.14 లక్షల కోట్లు మాఫీ చేసినప్పుడు ఈ మేధావులకు విద్యా, వైద్యం, అభివృద్ధి గుర్తుకు రాకపోవడం దురదృష్టకరం.గ్రామీణ ఉపాధి హామీ పథకం కొత్తగా వచ్చినపుడు కూడా వీరంతా గగ్గోలు పెట్టారు. ఉపాధి హామీ పథకం వల్ల కూలి పెరిగి, వలసలు తగ్గి కొంతమందైనా గౌరవప్రదంగా బతుకుతున్నారన్నది వాస్తవం. అయితే ఇదే బాపతుకు చెందిన కొందరు%ా%రైతు ఉద్యమాలపై విద్డూరమైన వాదనలు చేస్తున్నారు. రైతుల ముసుగులో భద్రతా సిబ్బందిపై రాళ్లు విసిరినట్లు, ఆందోళన జరిగిన ప్రాంతాల్లో ట్రాక్టర్ల కంటే ఖరీదైన వాహనాల్లో వచ్చినట్లు, చట్టాన్ని వీరు చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే హర్యానా పోలీసులు తమ సరిహద్దు దాటి (పోలీసు మాన్యువల్‌ను అతిక్రమించి) పంజాబ్ సరిహద్దులకు వెళ్లి జరిపిన తుపాకీ కాల్పుల్లో యువ రైతు శుభ కరణ్‌సింగ్ చనిపోయినప్పటికీ వారికి కనిపించలేదు. సోషల్ మీడియా అకౌంట్లు రద్దు చేయడం వారికి తప్పనిపించలేదు. వాస్తవానికి రైతులు ఎక్కడా చట్టాన్ని చేతిలోకి తీసుకోలేదు. ప్రభుత్వమే జల ఫిరంగులను, బాష్పవాయు గోళాలను, రబ్బర్ తూటాలుతోపాటు, ఒక కొత్త రకం రసాయనాన్ని గాలిలోకి వదిలి రైతుల కళ్లూ చెవులూ దెబ్బతినేలా చేసింది. ఇది భారత ప్రజల మీద, ప్రజలందరికీ ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేసే వారి పైన చేయాల్సిన పనేనా అని సభ్య సమాజం ఆలోచించాలి. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల సమస్యలను పరిష్కరించి, కనీస మద్దతు ధర చట్టం చేస్తేనే డాఎంఎస్ స్వామినాథన్‌కు ఇచ్చిన భారతరత్నకు సార్థకత.

# రోడ్డెక్కిన భూ నిర్వాసిత రైతులు

ఏలూరు, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు రోడ్డెక్కారు. జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట- పంగిడిగూడెం మధ్యలో గ్రీన్ ఫీల్డ్ హైవే అండర్ పాస్ వద్ద టెంటు వేసి పనులు అడ్డుకొని రైతులు ధర్నా నిర్వహించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. న్యాయమైన పరిహారం ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. పోలీసులు వచ్చి హైవే పనులు అడ్డుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా రైతులు ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు తమకు న్యాయమైన పరిహారం ఇవ్వాలంటూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. రైతులకు అతి తక్కువ పరిహారం ఇచ్చి బలవంతంగా భూములు లాక్కోవడం దారుణమని విమర్శించారు. ఆర్బిట్రేషన్ ద్వారా పరిహారం పెంచి ఇస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చి విచారణ పూర్తి అయినా ఆర్బిట్రేషన్ జడ్జిమెంట్స్ ఇవ్వకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఆర్బిట్రేషన్ జడ్జిమెంట్స్ ఇచ్చి రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. హైవే పనులు వల్ల దుమ్ము ధూళితో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. నిర్వాసిత రైతులకు జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. బోర్లు కోల్పోయిన వారికి వెంటనే జలకళ పథకంలో బోర్లు వేయాలని కోరారు. సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని సర్వీస్ రోడ్లు బీటీ రోడ్లుగా నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. భూమి ఒకవైపు బోర్ ఒక వైపు ఉన్న రైతులకు హైవే కింద నుండి ఎ÷-లాస్టిక్ పైపులు అమర్చాలని కోరారు. తగినంత ఎత్తులో అండర్ పాస్‌లు నిర్మాణం చేయాలన్నారు. రైతులకు న్యాయం చేయకపోతే పోరాటాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనకు టిడిపి చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి సొంగా రోషన్ కుమార్,రావూరి కష్ణ పెనుమర్తి రామ్ కుమార్ రైతులు ఆందోళనకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, గ్రీన్ ఫీల్డ్ భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు గోలి నర్సిరెడ్డి, వందనపు సాయిబాబా,పి.సోమిరెడ్డి,పి. సత్తిరెడ్డి, గూడపాటి శ్రీనివాసరావు, పరిమి రామారావు, ఆలపాటి మురళి, కొట్టు కనక నరసింహారావు, పుసులూరి శ్రీహరి, పల్లి వెంకటరామారావు, అందుగుల మోహన రావు,మాండ్రు సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బయట పడుతున్న నీటికష్టాలు


సిద్దిపేట,వేసవి కాలం మొదలు అయ్యిందో లేదో.. అప్పుడే నీటికటకటలు మొదలయ్యాయి. ఇంతకాలం సమస్యలను బయటకు రాకుండా దాచారు. మిషన్ కాకతీయతో చెరువులు ఉబికి వస్తున్నాయని బుకాయించారు. ఎండాకాలంలోనూ మత్తళ్లు దుముకుతున్నాయని ప్రచారం చేసుకున్నారు. మరి ఈ మూడు నెల్లలోనే పాతాల గంగ అదృశ్యమయ్యిందా అన్న రీతిలో నీటి సమస్యలు తన్నుకు వస్తున్నాయి. ఈ క్రమంలో అన్నదాతలకు అవస్థలు మొదలయ్యాయి. వ్యవసాయానికి అవసరమయ్యే సాగు నీటికి ఇప్పటినుండే ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా తమను మాత్రం గుర్తించడం లేదని తమ సమస్యలను తీర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పంటలు పంచడించలేమని అన్నదాత అందోళన చెందుతున్నరు. ఉమ్మడి మెదక్ జిల్లా అంటేనే వ్యవసాయ అధారిత జిల్లా ఎక్కడ పండించే పంటలు దేశం మొత్తం ఎగుమతి చేస్తారు. దేశానికే ధాన్య బండగరంలా ఉన్న జిల్లా ప్రస్తుతం నీటి వనరులు లేక వ్యవసాయ సాగుకు అంతరాయం ఏర్పడింది. గత ప్రభుత్వం లక్ష ఎకరాలకు నీటిని అందించే ఉద్దేశ్యంతో ప్రాజెక్టు నిర్మించినా అవి చివరి దశకు చేరకపోవడంతో తిరిగి సాగునీటిని ఆటంకం ఏర్పడే పరిస్థితి నెలకొంది. కనీసం ఈ ప్రభుత్వం అయినా ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతున్నారు. గగతంలో తాము ఆందోళన చేసినా పట్టించు కోలేదని, సరికాదా అణచివేసారని ఆందోళన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాలో సాగునీటి కోసం రైతన్నలు రోడ్డు ఎక్కారు. దుబ్బాక మండలం మల్లాయి పల్లి రైతులు పొలాల వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ నుండి వచ్చే కెనాల్ 50 మీటర్లు పూర్తి చేసి ఉంటే వందల ఎకరాల వరి పంట సాగు అయ్యేదని పూర్తిగా పంటలు ఎండిపోయాయని నిరసన చేస్తూన్నారు. ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా పంట పొలాల వద్ద రైతుల ఆందోళన బాటపట్టారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం ఎల్లాయిపల్లి రైతులు వ్యవసాయానికి సాగునీరు ఇవ్వాలంటూ ధర్నా చేస్తున్నారు. రాజీవ్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌లను అసంపూర్తిగా చేపట్టడం, వాటిలో నీటిని నింపకపోవడంతో రైతులకు నష్టం చేకూరుతోంది.

# విశాఖే రాజధాని

విశాఖపట్టణం,మార్చి5: విజన్ విశాఖ సదస్సులో సీఎం జగన్ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత వైజాగ్ నుంచే పాలన చేపడతామన్నారు. మళ్లీ గెలిచిన తర్వాత వైజాగ్‌లోనే ప్రమాణ స్వీకారం చేస్తానని అదే తన కమిట్‌మెంట్ అంటూ కామెంట్ చేశారు. విశాఖలో విజన్ విశాఖ సదస్సు ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఓ ప్రైవేటు హోటల్‌లో రెండు రోజుల పాటు కార్యక్రమం జరగనుంది. మొదటి రోజు సదస్సును ప్రారంభించిన సీఎం జగన్ వైజాగ్ వనరులను పారిశ్రామికవేత్తలకు వివరించారు. దేశంలోని మిగతా నగరాలతో పోల్చుకుంటే వైజాగ్ చాలా త్వరగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.. స్థిరత్వమైన ప్రభుత్వం ఉందని అభివృద్ధితో కూడిన సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నామని వివరించారు. అదే టైంలో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు వివరించారు. రాష్ట్రానికి విశాఖ చాలా ముఖ్యమైన బ్యాక్ బోన్‌గా ఉండబోతోందని అన్నారు. భవిష్యత్‌లో హైదరాబాద్ కంటే వైజాగ్ అభివడద్ధి చెందుతుందని జగన్ అభిప్రాయపడ్డారు. విభజనలో భాగంగా హైదరాబాద్ కోల్పోయామని దాని ప్రభావం నేటికీ ఉంటోందన్నారు. ఓవైపు అభివృద్ధిని కొనసాగిస్తూనే ముఖ్యమైన వ్యవసాయ రంగాన్ని కూడా ఉరకలు పెట్టిస్తున్నామన్నారు. ప్రస్తుతం వ్యవసాయం ఏపీలో 70 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు. చాలా రంగాల్లో దేశంలోని ఇతరరాష్ట్రాలతో పోలిస్తే ఏపీ మెరుగైన స్థానంలో ఉందన్నారు సీఎం జగన్. ఉత్పత్తి రంగంలో దేశంలోనే ఏపీ టాప్‌లో ఉందని వివరించారు. ఇలాంటి వాటన్నింటికీ పోర్టులు, ఇతర రవాణా సౌకర్యుల తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రామాయపట్నం, కాకినాడ, మూలపేట, మచిలీపట్నం, పోర్టులు రాష్ట్రాభివృద్ధికి సాయపడుతున్నాయని వివరించారు. ఈ క్రమంలోఎన్నికల తరువాత తాను విశాఖలో ఉంటానని సీఎం చెప్పారు. మళ్ళీ రెండవసారి ముఖ్యమంత్రిగా తాను విశాఖలోనే ప్రమాణస్వీకారం చేస్తానని స్పష్టం చేశారు. తాను విశాఖ వచ్చేందుకు అనేకసార్లు ప్రయత్నించిన రానివ్వలేదని తెలిపారు. కోర్ట్ కేసులు, కొన్ని మీడియా సంస్థలు విష ప్రచారం చేశాయన్నారు. భూ కబ్జాలు, అరాచకాలు అని ప్రచారం చేశారని మండిపడ్డారు. సీఎం వైజాగ్‌లో ఉంటే విశాఖ బాగా అభివృద్ధి చెందుతుం దన్నారు. తాను ఒక్కడినే విశాఖను కార్యనిర్వహక రాజధానిగా చేయాలనుకున్నానని.. ప్రతిపక్షం మొత్తం వ్యతిరేకించిందని తెలిపారు. అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు లక్ష కోట్లు అవుతుందని టీడీపీ ప్రభుత్వమే చెప్పిందంటూ జగన్ అన్నారు. అమరావతిలో ఎకరానికి మౌలిక సదుపాయాల కల్పనకు ఎకరాకు రూ.2 కోట్లు అవుతుందని డీపీఆర్ ఇచ్చారని సీఎం చెప్పారు. విశాఖలో రోడ్లు ఉన్నాయని... మంచి హోటల్స్ ఉన్నాయన్నారు. సెక్రటేరియట్ విశాఖలో అయితే ఐకానిక్ టవర్స్ కట్టవచ్చని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో నాలుగు పోర్టులు అతి వేగంతో నిర్మాణం జరుగుతున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. తాను విశాఖ వచ్చేందుకు తెగ ప్రయత్నం చేశానని విశాఖ వాసులను జగన్ నమ్మించే యత్నాలు చేశారు. నాలుగుసార్లు ముహూర్తం పెట్టి మరీ సీఎం వాయిదా వేసుకున్నారు. సీఎం వస్తే అందరూ వైజాగ్ వస్తారని... అప్పుడు దానంతట అదే అభివృద్ధి చెందుతుందంటూ ముఖ్యమంత్రి జగన్ చెప్పారు. వైజాగ్ రాడిసన్ బ్లూ హోటల్ లో విజన్ విశాఖ సదస్సులో సీఎం పాల్గొనగా.. 2,000 మందికి పైగా పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. విశాఖ అభివృద్ధి బాగా చెందుతోందని.. హైదరాబాద్ కంటే మిన్నగా వైజాగ్ అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలోనే వ్యవసాయ రంగంలో ఏపీలో 70 శాతం వృద్ధి సాధించిందని.. ఉత్పత్తి రంగంలో దేశంలోనే ఏపీ మెరుగ్గా ఉందన్నారు. అభివృద్ధిలో విశాఖ నగరం దూసుకెళ్తోందని.. అలాగే రామాయపట్నం, కాకినాడ, మూలపేట, మచిలీపట్నం పోర్టులు కీలకంగా మారాయన్నారు. గత ఐదేళ్లలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని.. ఏపీలో తలసరి ఆదాయం పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు హైదరాబాద్‌కే పరిమితమయ్యాయన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని.. డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా లబ్దిదారులకు నగదును అందజేస్తున్నామన్నారు. ఏపీలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని.. సముద్ర తీరంలో పోర్టులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఏపీలో నిరుద్యోగం తగ్గింది.. ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలతో 30 లక్షల ఉద్యోగాలు వచ్చాయని.. స్వయం ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయన్నారు. స్వయం సహాయక బృందాల పెండింగ్ రుణాలను మాఫీ చేశామన్నారు. బెంగళూరు కంటే వైజాగ్‌లో సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయని.. కొన్ని మీడియా సంస్థలు ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయన్నారు. ప్రతిపక్షానికి లబ్ది కలిగించేలా కథనాలు ఇస్తున్నాయని.. నాయకుడి ఆలోచన తప్పుగా ఉంటే అభివృద్ధి చెందదన్నారు. స్వార్థ ప్రయోజనాల వల్ల విశాఖ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి.. విశాఖ ఇంకా చాలా అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. అమరావతి రాజధానికి తాము వ్యతిరేకం కాదని.. అమరావతి శాసన

# ఉదారవాద విధానాల వల్లే మురికివాడలు

న్యూఢిల్లీ,నగరాల మధ్య అసమానతలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో మెగా సిటీలు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో మెట్రోలు, చిన్న నగరాల మధ్య అంతరమూ ఉంది. ఏ విధమైన ప్రణాళిక లేకుండా అభివృద్ధి చెందుతున్న ద్వితీయ శ్రేణి నగరాల అంచులలో పేదలు ఎక్కువగా ఉన్నారు. పని వెతుక్కుంటూ ఇక్కడికి వచ్చే వలస కూలీలు స్వచ్ఛమైన నీరు, వెలుతురు, మంచి మరుగుదొడ్లు లేని మురికివాడల్లో తల దాచుకుంటున్నారు. కొంచెం స్థిరమైన ఆదాయం ఉన్నవారు మంచి స్థలాల కోసం చూస్తారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా బాధ్యతల నుంచి తప్పుకుంటున్న నేటి పరిస్థితుల్లో పేదల నివాసాలు అత్యంత దుర్భరమైన వాతావరణంలో ఉంటున్నాయి.సమానతలు రాజ్యమేలుతున్న ఈ ప్రపంచంలో పేదలు ఎక్కువగా ఎక్కడ ఉపయోగించారనే ప్రశ్నకు సమాధానం పల్లెలే. కానీ అందుబాటులో ఉన్న ప్రకారం, 2035 నాటికి పట్టణాల్లోని మురికివాడలని చెప్పుకోవాల్సి వస్తుంది. 2030 నాటికి 200 కోట్ల మంది ప్రజలు పట్టణ మురికివాడలలో నివాసిస్తారు.ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం, ప్రపంచంలోని పట్టణ పేదలలో సగం మంది మురికివాడల్లోనే సృష్టించారు. 1980వ దశకంలో ప్రారంభమైన నయా ఉదారవాద విధానాల కారణంగా అసమానతలు తీవ్రరూపం దాల్చాయి. ఇది మురికివాడల విస్తరణకు, అక్కడ నివసించే వారి సంఖ్య పెరుగుదలకు ఆజ్యం పోసింది.ఆధునిక పెట్టుబడిదారీ విధానం పట్టణ-కేంద్రీకృత ప్రత్యేకించి మెగా సిటీ-కేంద్రీకృత అభివృద్ధి నమూనాను ముందుకు తెచ్చింది. పెట్టుబడిదారీ విధానం అత్యున్నత రూపమైన నయా ఉదారవాద విధానాలు నిర్దేశించిన అభివృద్ధి నమూనా దేశంలో ప్రచ్ఛన్న నిరుద్యోగితను, వలసలను పెంచింది. పల్లెల్లో సామాన్యులు, ఆకలితో అలమటిస్తున్న జనం పని వెతుక్కుంటూ తమ పెట్టెలు, మంచాలు తీసుకొని నగరాలకు వెళ్లడం నేడు అన్ని దేశాల్లోనూ కనిపించే సాధారణ దృశ్యం.పట్టణాల వృద్ధి వేగం పెరిగింది. 1950లో 10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలు 86 ఉండగా, 2015 నాటికి అది 550కి పెరిగింది.1950 నుండి జనాభా పెరుగుదలలో మూడింట రెండొంతుల మంది నగరాల్లోనే స్థాపించారు. పట్టణ జనాభా కూడా అపూర్వమైన స్థాయిలో పెరుగుతోంది. నగరాల్లో ప్రతి వారం సుమారు 10 లక్షల మంది జన్మిస్తున్నారు.పట్టణాలకు వలస వెళ్లే వారి సంఖ్య కూడా దాదాపు అంతే. గత మూడు దశాబ్దాల్లో పట్టణ కార్మికుల సంఖ్య రెట్టింపు అయింది. 1910లో లండన్ నగరం 1800లో ఉన్నదానికంటే ఏడు రెట్లు పెద్దది కాగా, ఢాకా నగరం 1950లో ఉన్నదాని కంటే 40 రెట్లు పెద్దదైంది.నగరాల మధ్య అసమానతలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో మెగా సిటీలు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో మెట్రోలు, చిన్న నగరాల మధ్య అంతరమూ ఉంది. ఏ విధమైన ప్రణాళిక లేకుండా అభివృద్ధి చెందుతున్న ద్వితీయ శ్రేణి నగరాల అంచులలో పేదలు ఎక్కువగా ఉన్నారు.పని వెతుక్కుంటూ ఇక్కడికి వచ్చే వలస కూలీలు స్వచ్ఛమైన నీరు, వెలుతురు, మంచి మరుగుదొడ్లు లేని మురికివాడల్లో తల దాచుకుంటున్నారు. కొంచెం స్థిరమైన ఆదాయం ఉన్నవారు మంచి స్థలాల కోసం చూస్తారు.అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా బాధ్యతల నుంచి తప్పుకుంటున్న నేటి పరిస్థితుల్లో పేదల నివాసాలు అత్యంత దుర్భరమైన వాతావరణంలో ఉంటున్నాయి.ప్రపంచంలో అతి పెద్ద మురికివాడలలో ఒకటి మహారాష్ట్రలోని ధారావి. ఇక్కడ 2.39 చదరపు కింద 10 లక్షల మందికి పైగా ప్రజలు సంపాదించారు. జనసాంద్రత చదరపు కిలోమీటరుకు 2.77 లక్షలు.బ్రిటిష్ వలస పాలనలో 1884లో ధారవి ఏర్పడింది. బొంబాయిలో అప్పట్లో నెలకొల్పబడిన నేత కర్మాగారాలు, చర్మకారుల పరిశ్రమలు, ఇతర పరిశ్రమలలో పని చేయడానికి వచ్చిన కూలీలకు ధారవిలో చాలా తక్కువ ధరకే వసతి దొరికేది. మిగిలిన మురికివాడల కథలూ దాదాపు ఇలాగే ఉంటాయి.వ్యవసాయంలో సరళీకరణ విధానాలను అమలు చేయడంతో నగరాలకు వలసలు తీవ్రంగా పెరిగాయి. రాయితీలను దశలవారీగా రద్దు చేసి, ధరల నియంత్రణను మార్కెట్ శక్తులకు వదిలేయడంతో అది వ్యవసాయంలో స్తబ్దతకు దారితీసింది.దిగుమతులపై ఆంక్షల ఎత్తివేత వల్ల అనేక వ్యవసాయ ఉత్పత్తులకు పెద్ద దెబ్బ తగిలింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. మనుగడ సాగించడానికి 'నగరాలకు వెళ్లడం' తప్పనిసరి అయింది.అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రభుత్వాలు ఒక్కొక్కటిగా ఐఎమ్ఎఫ్ సిఫార్సులకు అనుగుణంగా సంస్కరణలను అమలు చేయాల్సి



వచ్చింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని ప్రభుత్వాలు గ్రామీణ వ్యవసాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయి.లాటిన్ అమెరికా, ఆఫ్రికాలలో రైతులను ఆధునీకరించే ప్రణాళికలు విడిచిపెట్టబడ్డాయి.అన్ని స్థానిక రక్షణలను రద్దు చేయడంతో, పేద రైతులు కరువులు, వరదలు, ధరల హెచ్చుతగ్గులతో కుదేలవుతున్నారు. కంబోడియాలో 60 శాతం మంది చిన్నకారు రైతులు తమ భూములను అమ్ముకుని, వైద్యం కోసం చేసిన అప్పులు తీర్చేందుకు నగరాలకు వెళ్లాల్సి వచ్చింది. వ్యవసాయ సంక్షోభం, అది సృష్టించిన ఆర్థిక పతనం అంతర్యుద్ధాలకు దారితీసింది. ఆఫ్రికాలోని అనేక ప్రాంతాలలో వ్యవసాయం పూర్తిగా నాశనమైంది. ఈ విధంగా సృష్టించబడిన తీవ్ర పేదరికం కారణంగా మురికివాడలు పెరిగాయి.సామాజిక శాస్త్రవేత్తలు 19వ శతాబ్దపు మురికివాడలను పారిశ్రామికీకరణ ఉప-ఉత్పత్తిగా భావించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో నేటి మురికివాడల పెరుగుదల పేదరికం, వ్యవసాయ క్షీణత కారణంగా ఏర్పడినదే.ఐక్యరాజ్యసమితి ప్రకారం, ఇథియోపియా పట్టణ జనాభా మురికివాడల్లో అత్యధికంగా వుంటోంది (పట్టణ నివాసులలో 99.4 శాతం). చాద్ (99.4 శాతం), ఆఫ్ఘనిస్తాన్ (92 శాతం)గా వుంది. మహానగరాల్లో పరిస్థితి కూడా దీనికి భిన్నంగా ఏమీ లేదు. బాంబే (12 లక్షల మంది), ఢాకా (10 లక్షలు), మెక్సికో (10 లక్షలు), లాగోస్, కైరో, కరాచీ, ఢిల్లీ (6 నుండి 8 లక్షలు) మురికివాడల్లో బతుకులు వెళుతున్నారు.పూర్వ సోవియట్ యూనియన్, రష్యాలోని వివిధ ప్రాంతాలలో మురికివాడలు వేగంగా జరుగుతున్నాయి. నేడు ప్రపంచంలో 2 లక్షలకు పైగా మురికివాడలు ఉన్నాయి. ఒక్కో మురికివాడలో 1000 నుండి 10 లక్షల మందికి పైగా ఉన్నాయి. ఒక్క దక్షిణాసియా దేశంలోనే దాదాపు 20,000 మురికివాడలు ఉన్నాయి. అవి ఆకలి కేంద్రాలని చెప్పుకోవచ్చు.బ్రిటిష్ వలస పాలనలో వున్న దేశాలలో మురికివాడలు పెద్దఎత్తున ఏర్పడ్డాయి. వ్యవసాయ, ఆర్థిక వ్యవస్థల విధ్వంసం, భారీ విధింపు కారణంగా వలస సాగిన దేశాల గ్రామీణ ప్రాంతాల్లో బతకడమే కష్టమైంది.ఆఫ్రికా వంటి దేశాల్లో అనుసరించిన విధానాలు స్థానిక జనాభాను మురికివాడల్లోకి నెట్టాయి. కనీస అవసరాలైన తాగు నీరు, పారిశుధ్యం చాలా అధ్వానంగా ఉంటాయి. అంటువ్యాధులు ప్రబలడానికి ఇది ఆసరా ఇస్తుంది. ప్రతి అంటువ్యాధి మరిన్ని 'మురికివాడలను' సృష్టించింది.పట్టణీకరణ వల్ల మురికివాడలు అనివార్యంగా ఏర్పడతాయా? అంటే కాదనే సూచనలు కూడా ఉన్నాయి. విప్లవానంతర క్యూబా దీనికి తిరుగులేని ఉదాహరణ.ఫైడల్ కాస్ట్రో కమ్యూనిస్ట్ ప్రభుత్వం%ెా%విప్లవానికి ముందు మురికివాడలలో నివసించిన వారికి సాపేక్షంగా మెరుగైన గృహాలను నిర్మించింది. వారికి కనీస జీవన సౌకర్యాలు కల్పించింది. పట్టణ వలసలు ఎక్కువగా జరిగిన చైనా కూడా విభిన్నంగా వ్యవహరించింది. పట్టణాలకు వలస వచ్చిన వారికి గృహాలు, పారిశుధ్య సౌకర్యాలు అందించారు.1950వ, 60వ దశకంలో, అనేక దేశాల్లో జనాదరణ పొందిన ప్రభుత్వాలు అదే దిశలో పయనించాలని కోరుకున్నాయి. అందుకు ప్రయత్నించారు కూడా. కానీ పాలక వర్గ ప్రయోజనాలు చాలా చోట్ల వీటిని అడ్డుకున్నాయి. ఈ కాలంలోనే కొన్ని దేశాలు తమ రాజ్యాంగాలలో సోషలిజాన్ని సాధించడం లక్ష్యంగా రాసుకున్నాయి.కానీ 1980 నాటికి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అభివృద్ధి చెందుతున్న చాలా దేశాలు కేవలం ఆర్థికాభివృద్ధిని మాత్రమే లక్ష్యంగా చేసుకునే నయా ఉదారవాద విధానాల్లో చిక్కుకున్నాయి. దాంతో పేదరిక నిర్మూలన, మురికివాడల నిర్మూలన, ప్రజారోగ్యం, ప్రభుత్వ విద్యను అందించడాన్ని ఎజెండా నుంచి తొలగించారు.అసమానతల యుగం. ప్రభుత్వాల ఉదాసీనత కూడా దీనికి తోడైంది. ఈ నేపథ్యంలో పౌరులకు నీరు, విద్యుత్, విద్య, పారిశుధ్యం, గృహాలకు హామీ ఇచ్చే ప్రభుత్వాలు మాత్రమే మురికివాడలలోని దుర్భర జీవితం నుండి ప్రజలను రక్షించగలవు.

# పనిమనిషే కిడ్నాపర్

హైదరాబాద్,పనిమనిషిగా ఇంట్లో చేరిన రెండు రోజులకే 9 నెలల చిన్నారిని ఎత్తుకెళ్లిందో రాక్షసి. తల్లిదండ్రులు గమనించి.. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు... సీసీ ఫుటేజ్ ఆధారంగా... కొన్ని గంటల్లోనే కేసును ఛేదించారు. జహీరాబాద్‌లో నిందితురాలిని పట్టుకున్నారు. చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. చిన్నారి దొరకడంతో అటు పేరెంట్స్, ఇటు పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. కాస్త ఆలస్యమయితే... నిందితురాలు... తప్పించుకునేదని పోలీసులు అన్నారు. హైదరాబాద్ పాతబస్తీలోని మాదన్నపేటలో జరిగింది కిడ్నాప్. ఛత్రీనగర్‌కు చెందిన షహనాజ్‌ఖాన్ అనే మహిళ... చిన్నారి ఇంట్లో రెండు రోజుల క్రితమే పనికి కుదిరింది. చిన్నారి ఆరోగ్యం సరిగాలేకపోవడంతో... చంచల్‌గూడలోని నర్సింగ్‌హోమ్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ సమయంలోనే... చిన్నారి కిడ్నాప్ అయ్యింది. ఇంట్లో పని ముగించుకుని... ఆస్పత్రికి వచ్చిన షహనాజ్‌ఖాన్ ఎవరికీ తెలియకుండా పాపను ఎత్తుకెళ్లింది. చిన్నారి కనిపించకపోవడంతో... వెంటనే పోలీసులను ఆశ్రయించారు తల్లిదండ్రులు. సమీపంలోని సీసీ కెమరాలను పరిశీలించిన పోలీసులు... షహనాజ్‌ఖాన్ పాపను ఎత్తుకెళ్లినట్టు గుర్తించారు. ఆమె అక్కడి నుంచి ఎక్కడెక్కడికి వెళ్లిందని... సీసీ ఫుటేజ్‌ను పరిశీలించారు. హైదరాబాద్ ఎంజీబీఎస్‌లో జహీరాబాద్ బస్సు ఎక్కినట్టు గుర్తించారు. వెంటనే జహీరాబాద్ పోలీసులను అప్రమత్తం చేశారు... మాదన్నపేట పోలీసులు. జహీరాబాద్ పోలీసులు వెంటనే... బస్టాండ్ దగ్గరకు చేరుకుని వేచి చూశారు. షహనాజ్‌ఖాన్ ఎక్కిన బస్సు కోసం ఎదురుచూశారు. ఆ బస్సు రాగానే అప్రమత్తమయ్యారు. చిన్నారితోపాటు బస్సు దిగిన షహనాజ్‌ఖాన్‌ను వెంటనే అదుపులోకి తీసుకున్నారు. చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. కిడ్నాప్ జరిగిన కొన్ని గంటల్లోనే పోలీసులు కేసును ఛేదించారు. చిన్నారిని సేఫ్‌గా పేరెంట్స్‌కు అప్పగించారు. నిందితురాలు షహనాజ్‌ఖాన్... ఛత్రీనగర్‌కు చెందిన మహిళగా గుర్తించారు. అయితే... ఆమె చిన్నారిని ఎందుకు కిడ్నాప్ చేసింది...? ఎక్కడికి తీసుకెళ్లాలని అనుకుంది...? ఆమె వెనుక కిడ్నాప్ ముఠా ఉందా...? అన్న కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. చిన్నారి క్షేమంగా తమ చెంతకు చేరడంతో తల్లిదండ్రులు సంతోషపడుతున్నారు. పాప కిడ్నాప్ అయినట్టు వెంటనే గుర్తించడం... త్వరత్వరగా దర్యాప్తు జరగడంతో నిందితురాలిని పట్టుకోగలిగారు. చిన్నారులను కిడ్నాప్ చేసి... వారిని చిత్రహింసలు పెట్టి దివ్యాంగులుగా మారుస్తున్న ఘటన వెలుగుచూసింది. పిల్లలను దివ్యాంగులుగా మార్చి... వారితో బెగ్గింగ్ చేయిస్తోంది ఆ ముఠా. ఈ మధ్య కాలంలో పిల్లల కిడ్నాప్‌లు ఎక్కువవుతున్నాయని... చిన్న పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచిస్తున్నారు పోలీసులు. గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# టిక్కెట్ల ఆరాటం !

తిరుపతి,: రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఆశిస్తున్న నేతల సంఖ్య భారీగా పెరిగింది. ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ స్థానాలకు 1150 దరఖాస్తులు రాగా 25 పార్లమెంటు స్థానాలకు 170 దరఖాస్తులు వచ్చాయి. గతంలో 2014, 2019 ఎన్నికల్లో ఉచితంగా దరఖాస్తు చేసుకొమన్న కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే నాయకులే కానరాలేదు. తాజాగా షర్మిలమ్మ రాకతో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది. ఈ పర్యాయం వేల రూపాయలు దరఖాస్తు మొత్తం కేటాయించినప్పటికీ వెలుగులా భారీ ఎత్తున దరఖాస్తులు వచ్చి చేరాయి. ఈనెల 29 చివరి గడువు తేదీగా నిర్ణయించి దరఖాస్తులు స్వీకరించారు.

రేపటి నుంచి అభ్యర్థులతో ముఖాముఖీ

ఈనెల 5,6 తేదీలలో టికెట్లు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో షర్మిలమ్మ ముఖాముఖి నిర్వహిస్తారు. తిరుపతి జిల్లా ఆశావాహులతో 6న మధ్యాహ్నం 2 .00 గంటల నుంచి -3.00 గంటలకు, చిత్తూరు జిల్లా దరఖాస్తుదారులతో మధ్యాహ్నం 4గంటల నుంచి -5 గంటల మధ్య పీసీసీ అధ్యక్షురాలు షర్మిల భేటీకానున్నారు. ఒక్కో అభ్యర్థితో ముఖాముఖి మాట్లాడాలి పార్టీని ప్రక్షాళన చేసి గట్టి పోటీ ఇచ్చే అభ్యర్థులను బరిలోకి దించేందుకు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం.అభ్యర్థుల ఫైనల్ జాబితాను కేంద్రానికి పంపి ఆయా స్థానాలను కేటాయించనున్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి పార్టీ అధిష్టానం నుంచి ముఖాముఖి నిర్వహించే తేదీ సమయాలను కేటాయిస్తూ సంక్షిప్త సమాచారం అందింది. ప్రధానంగా అభ్యర్థి స్థితి గతులు, అసెంబ్లీ నియోజకవర్గంపై అభ్యర్థి అవగాహన, ఆర్థిక పరిస్థితి ఇత్యాధి ప్రశ్నలతో అభ్యర్థుల స్క్రీనింగ్ జరుగుతోందని, ఇటీవల జరిగిన ముఖాముఖీ భేటీల సమాచారం.

పార్టీ జవసత్వాల కోసం

రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ పూర్తిగా డీలా పడ్డ విషయం విధితమే. రాష్ట్ర విభజనకు కాంగ్రెస్ పార్టీ కారణం అన్న భావనతో ఏపీలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోయింది. చట్టసభల్లో అటు పార్లమెంటు ఇటు అసెంబ్లీలో ఒక్క సీటు అంటే ఒకటి కూడా ఏపీ నుంచి లేని పరిస్థితి ఏర్పడింది. 2014 ఎన్నికల్లో 2019 ఎన్నికల్లో ఆ పార్టీ కి ఒక్క స్థానం కూడా దక్కలేదు. ఈ నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డిని పీసీసీ అధ్యక్షురాలుగా కేంద్ర నాయకత్వం నియమించింది.షర్మిల రాకతో పార్టీలో జవసత్వాలు పుంజుకున్నాయనే చెప్పాలి. తన అన్న, వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఇటు టీడీపీ అధినేత చంద్రబాబుపై మరో వైపు బీజేపీ పై షర్మిల పదునైన విమర్శనాస్త్రాలను సంధిస్తూ పార్టీ క్యాడర్ లో జోష్ నింపుతున్నారు. 5 బ్రహ్మాస్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఐదు భారీ బహిరంగ సభలను ఎన్నికల కోడ్ రాకముందే నిర్వహించాలని నిర్ణయించిన విషయం విద్యుతమే.తొలి సభ అనంతపురంలో ప్రతి ఇంటికి ఐదువేల రూపాయలు గ్యారంటీ పేరుతో కొత్త పథకాన్ని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కర్కే ప్రకటించిన విషయం విధితమే. రెండవ సభ మార్చి ఒకటిన తిరుపతిలో నిర్వహించి కేంద్రంలో అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హెూదాపై తొలి సంతకం చేస్తామని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ తో పాటు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రకటించిన విషయం విధితమే . మూడవ సభ గుంటూరులో నిర్వహించాలని నిర్ణయిస్తారు. ఈ సభలతో పార్టీ క్యాడర్లో జోష్ పెరిగింది.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో

పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి రాకతో చిత్తూరు జిల్లా పార్టీ శ్రేణుల్లో చిగురిస్తున్నాయి. దీంతో అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు టికెట్ ఆశిస్తున్న ఆశావాహులు భారీగా పోటీపడుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి పార్లమెంటు టికెట్టు కోసం 11 మంది, చిత్తూరు పార్లమెంటుకు 12 మంది పోటీ పడుతూ దరఖాస్తులు చేసుకున్నారు. ఇక అసెంబ్లీ స్థానాల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అత్యధికంగా గూడూరుకు 19, సూళ్లూరుపేటకు 19, పూతలపట్టుకు 14 , సత్యవేడుకు 13 దరఖాస్తులు వచ్చాయి.తిరుపతి అసెంబ్లీకి 9 ,వెంకటగిరి కి 5, శ్రీకాళహస్తికి 11,చంద్రగిరికి 5,, చిత్తూరుకు 8, కుప్ప ంకు 8, పలమనేరు 5, గంగాధర్ నెల్లూరుకు 9, పుంగనూరు 3,నగిరి 3 దరఖాస్తులు వచ్చాయి.కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం భారీగా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు రావడంతో పాటు పార్టీకి నిధులు కూడా జమ కావటం విశేషం.అసెంబ్లీ స్థానానికి రూ.10,000లు పార్లమెంటు స్థానానికి రూ.25,000లు చొప్పున దరఖాస్తుకు ధరావత్తు నిర్ణయించారు.

# బిఆర్ఎస్‌కు వరుస దెబ్బలు ..పార్టీని వీడుతున్న నాయకులు




హైదరాబాద్,తెలంగాణలో అధికారాన్ని కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. బీఆర్ఎస్ లో పదవులు అనుభవించిన నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో...నేతలంతా తమ దారి తాము చూసుకుంటు న్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెతను పక్కాగా అనుసరిస్తున్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాల్సిన నేతలంతా...పక్క చూపులు చూస్తున్నారు. వారంరోజుల వ్యవధిలో ఇద్దరు ఎంపీలు బీజేపీ కండువా కప్పేసుకున్నారు. ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు పోతుగంటి రాములు, జహీరబాద్ ఎంపీ బీబీ పాటిల్... పార్టీకి రాంరాం చెప్పేశారు. వారిద్దరూ బీజేపీ కండువా కప్పుకోవడం జరిగిపోయింది. బీబీ పాటిల్‌కు జహీరాబాద్ పార్లమెంట్ స్థానం, ఎంపీ రాములు తనయుడు భరత్‌కు నాగర్‌కర్నూలు ఎంపీ సీటు కేటాయించింది. వీరిద్దరు మొదటి జాబితాలోనే టికెట్ దక్కించుకున్నారు. మరికొందరు నేతలు కాషాయ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. వర్ధనపేటకు చెందిన ఆరూరి రమేశ్, వరంగల్ మున్సిపల్ చైర్‌పర్సన్ గుండు సుధారాణి కూడా కారు వీడేందుకు సిద్దంగా ఉన్నారు. ఇప్పటికే పట్నం మహేందర్ రెడ్డి దంపతులు, తీగల కృష్ణారెడ్డిలు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. బద్రాచలం ఎమ్మెల్యే కూడా కారు దిగేందుకు రెడీ అయ్యారు. ఈ క్రమంలో ఒక్కొక్కరుగా జారు కుంటున్నట్లు తెలుస్తోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఓటమి పాలయింది. మూడోసారి అధికారంలోకి వస్తామని భావించిన గులాబీ పార్టీ అంచనాలు తలకిందులు అయ్యాయి. మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమంటూ కొందరు నేతలు లెక్కలు వేసుకున్నారు. కేసీఆర్ కూడా మూడోసారి గెలుస్తామని చెప్పడంతో...ఇతర పార్టీల నుంచి పలువురు నేతలు ముందుకు వెనుక ఆలోచించకుండా కారు ఎక్కేశారు. గులాబీ పార్టీ ఓవర్ లోడ్ అని తెలిసినా...అధికారంలోకి వస్తే పదవులు వస్తాయన్న ఆశతో కండువా కప్పేసుకున్నారు. ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రావడంతో...రాజకీయ పరిణామాలు చకచకా మారిపోతున్నాయి. పార్టీ అధికారంలో ఉన్న ఎమ్మెల్యే, ఎంపీ పదవులు అనుభవించిన నేతలు... ఒక్కొక్కరుగా మెల్లిగా కారు పార్టీకి గుడ్ చెప్పేస్తున్నారు. ఇటు కేంద్రం...అటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలలోకి నేతలు జంప్ అవుతున్నారు. ఇద్దరు ఎంపీలు బీజేపీలో చేరడం...అంతకుముందు పలువురు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం కావడంతో కారు పార్టీలో కలవరం మొదలైనట్లు తెలుస్తోంది. ఇక ముందు కూడా వలసలు ఇలాగే కొనసాగుతాయా అన్న చర్చ బీఆర్ఎస్ పార్టీలో మొదలైంది. పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసే వరకు...వలసలు ఏ స్థాయికి చేరుకుంటాయన్నది చర్చనీయాంశంగా మారింది. తాజాగా పలువురు ఎమ్మెల్యేలు కూడా ఇతర పార్టీల్లోకి వెళ్తారన్న ప్రచారం జోరుగా జరుగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు పదవులు ఎంజాయ్ చేసిన నేతలు...గులాబీ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. అయితే ఎంత మంది నేతలు వెళ్తున్నా...బీఆర్ఎస్ హైకమాండ్ పెద్దగా స్పందించడం లేదు. దీనికి కారణాలు ఉన్నాయని సొంత పార్టీ నేతలు చెబుతున్నారు. పార్టీ వీడే నేతలను బుజ్జగించాల్సిన అవసరం లేదని, అధికారం లేనప్పుడు పార్టీలో కొనసాగే ఆలోచన లేని నేతలు...బయటకు పోతే మంచిదని యోచనలో హైకమాండ్ ఉంది. అధికార కాంగ్రెస్ కూడా బిఆర్ఎస్‌ను ఖాళీ చేయించే పనిలో ఉంది. బిఆర్ఎస్‌ను దెబ్బతీసే పనిలో బిజెపి కూడా ఉంది.

## రా కదలిరా సభ' టీడీపీకి ఇదే ఆఖరి సభ

శ్రీసత్యసాయి,'రా కదలిరా సభ' టీడీపీకి ఇదే ఆఖరి సభ అని.. టీడీపీ సభలకు జనం రావడం లేదంటూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ ఎద్దేవా చేశారు. పరిగి మండలంలో టీడీపీ నుంచి 430 కుటుంబాలు మంత్రి ఉషశ్రీ చరణ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెండు రోజుల ముందు వరకు వాలంటీర్లను కించపరిచిన చంద్రబాబు.. పెనుగొండ సభలో వాలంటీర్లను కొనసాగిస్తాం..

# 5 సీట్లలో ఏదైనా ఒక్కటి ఇవ్వండి

హైదరాబాద్,తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల వాతావరణం నెలకొంది. తెలంగాణలో కాంగ్రెస్‌తో పొత్తులో ఉన్న సీపీఐ.. ఎంపీ సీట్‌పై ఆశలు పెట్టుకుంది. పొత్తులో భాగంగా ఎంపీ సీటు ఇవ్వాలని కాంగ్రెస్‌ని కోరుతుంది సీపీఐ. ఈమేరకు తెలంగాణలో 5 ఎంపీ స్థానాలు ప్రతిపాదించింది సీపీఐ. ఖమ్మం, నల్గొండ, భువనగిరి, వరంగల్, పెద్దపల్లి ఎంపీ సీట్లలో ఏదో ఒక సీటు కేటాయించాలని కాంగ్రెస్‌కి విజ్ఞప్తి చేశారు తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ప్రతిపాధించిన 5 ఎంపీ స్థానాల్లో ఒక్కటైన ఇస్తుందని ఆశీస్తున్నట్లు చెప్పారు కూనంనేని. ఖమ్మంలో పార్లమెంటరీ నియోజక వర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. రాష్ట్రంలోని మిగిలిన స్థానాలతో పోలిస్తే ఈ ఐదు ఎంపీ సీట్ల పరిధిలో బలంగా ఉన్నామని సీపీఐ చెప్తోంది. కాంగ్రెస్ సహకరించి ఒక సీటు కేటాయిస్తే.. గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుంది సీపీఐ. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తు పెట్టుకుని ఒక సీటు కేటాయించినట్టే.. ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లోనూ ఒక సీటు కేటాయించాలని కోరుతోంది సీపీఐ. ఒక్క సీటైనా ఇచ్చేలా ఒప్పిస్తామని చెప్తున్నారు కూనంనేని. కమ్యూనిస్టులు ఉంటేనే ఇండియా కూటమికి స్ట్రెంత్ అని తమకు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ స్థానామైన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమీలో భాగంగా తమిళనాడులో సీపీఐకి డీఎంకే రెండు సీట్లు కేటాయించిందని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ మనుగడ రోజురోజుకి తగ్గిపోతుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్లేస్‌ను బీజేపీ భర్తీ చేసేందుకు చేస్తున్న ప్లాన్స్‌ని కాంగ్రెస్ తిప్పికొట్టాలని చెప్పారు. సీపీఐ పొత్తుతో కాంగ్రెస్‌కి మరింత బలం చేకూరుతుందని కూనంనేని సాంబశివరావు చెప్పారు.

# సీటు చిచ్చు...

హైదరాబాద్,మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థిగా మాజీమంత్రి ఈటెల రాజేందర్ ఎంపికలో బీజేపి అధిష్ఠానం అవలంబించిన తీరుపై పార్టీలో చిచ్చు రేగుతోంది. అలాగే పార్టీలో చేరిన వెంటనే ఎంపి సీట్లు కేటాయించడంపైనా అసంతృప్తి వెల్లడవుతోంది. ముఖ్యంగా మల్కాజిగిరి సీటుపై మురళీధర్‌రావు అనుచరులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈటలకు టికెట్ కేటాయించినట్లు ప్రకటన వెలువడిన తర్వాత మురళీధర్‌రావు ఓ ట్వీట్ చేయడంతో కలకలం రేగింది. 'మల్కాజిగిరిలో నా కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు.. త్వరలోనే అనుచరులు, కార్యకర్తలను వ్యక్తిగతంగా కలుస్తా, ఆపై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తా' అని ఆయన ట్వీట్ చేశారు. మల్కాజిగిరి టికెట్ కోసం బీజేపీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ ఎం.కొమురయ్య, సీనియర్ నాయకులు చాడ సురేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, తూళ్ల వీరేందర్‌గౌడ్, మల్లారెడ్డి, పన్నాల హరీష్ రెడ్డి, సామ రంగారెడ్డి ప్రయత్నాలు చేశారు. గత లోక్‌సభ ఎన్నికలో ఇక్కడి నుంచి మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచం దర్‌రావు పోటీ చేశారు. ఈ సారి పోటీకి ఆయన ఆసక్తి చూపలేదు. మల్కాజిగిరి టికెట్ తనకే ఇస్తానని అధిష్టానం హామీ ఇవ్వడంతో మురళీధర్‌రావు నియోజకవ ర్గం లో అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రచారం చేసుకుంటున్నారు. ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ కోసం ప్రత్యేకంగా కార్యాలయం ఏర్పాటుచేశారు. చాయ్‌పే చర్చ కార్యక్రమాలతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించారు. డిజిటల్ హిందూ కార్యక్రమాలను నిర్వహించారు. ఫిర్ ఏక్ బార్ మోదీ పేరుతో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. టికెట్ ఖరారు చేసే రోజు కూడా మూసాపేటలో అభిమానులు, అనుచరులతో సమావేశం నిర్వహించారు. పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేస్తున్న వారికి టికెట్ ఇవ్వడం లేదంటూ సోషల్ మీడియాలో కార్యకర్తలు, అనుచరులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టికెట్ ఆశించి భంగపడ్డ సీనియర్ నాయకులు ఎన్నికల్లో అభ్యర్థికి సహకరించకూడదని నిర్ణయించినట్టు సమాచారం. ఈ మేరకు వారు ఇటీవల ఓ సమావేశం నిర్వహించినట్టు తెలిసింది. హైదరాబాద్ లోక్‌సభ స్థానాన్ని విరించి ఆస్పత్రి చైర్మన్, లతా మా ఫౌండేషన్ చైర్‌పర్సన్ మాధవీలతకు కేటాయించడంతో కొంతమంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నాయకులను కాదని, ఇతరులకు టికెట్ ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థానం నుంచి గతంలో రెండుసార్లు పోటీ చేసిన భగవంత్‌రావు, మాజీ డిప్యూటీ మేయర్ సుభా?షచం దర్‌జీ, పొన్న వెంకటరమణ, రూప్‌రాజ్ టికెట్ ఆశించారు. ఈసారి టికెట్ భగవంత్‌రావు, సుభాష్ చందర్‌జీలో ఎవరికో ఒకరికి ఇస్తారని ఊహించారు. చివరకు మాధవీలతకు కేటాయించారు. మాధవీలత ఎంపికపై ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా అసంతృప్తిగా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. రాజాసింగ్ హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు.

# ఫెడరల్ స్ఫూర్తిని చాటిన రేవంత్!

హైదరాబాద్, గత కొన్నేళ్లుగా తెలంగాణలో మోడీ పర్యటన వార్తల్లో నిలుస్తూనే వస్తోంది. అదే విధంగా మోడీ తాజా పర్యటన కూడా అందరి దృష్టినీ ఆకర్షించింది. అయితే గతంలో మోడీ పర్యటన చుట్టూ వివాదాలు, వివాదాస్పద చర్చలూ ముసురుకుని ఉండేవి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల రాజకీయాలే ప్రభుత్వాల మధ్యా కూడా ప్రతిఫలించేవి. రాజకీయ విభేదాలు పాలనలోనూ, కేంద్ర, రాష్ట్ర సంబంధాలలోనూ కనిపించకూడదన్న ఫెడరల్ స్ఫూర్తికి ఇసుమంతైనా విలువ ఉండేది కాదు. ప్రధాని హెూదాలో మోడీ రాష్ట్రంలో అధికారిక పర్యటనకు వచ్చిన సందర్భాలలో ప్రొటోకాల్ ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి స్వాగతం పలకాలన్న విషయాన్ని కేసీఆర్ పట్టించుకోకపోయేవారు.అలాగే అధికారిక కార్యక్రమాలలో ప్రధానితో వేదిక పంచుకోవాలన్న సంప్రదాయాన్ని కూడా ఆయన ఖాతరు చేసే వారు కాదు. అయితే తెలంగాణలో ప్రభుత్వం మారిన తరువాత ప్రజాస్వామ్య సంప్రదాయాలకు, విలువలకు పెద్ద పీట వేస్తూ కొత్త ముఖ్యమంత్రి రేవంత్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సామరస్యపూర్వక సంబంధాలు అభివృద్ధికి దోహదపడతాయని చెప్పడమే కాదు.. స్వయంగా ఆచరించి చూపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఘర్షణ వల్ల ప్రజలకు నష్టమని విస్పష్టంగా చెప్పారు. రాజకీయాలనేవి ఎన్నికల సమయంలోనేననీ, తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి నడుస్తామని విస్పష్టంగా చాటారు. హైదరాబాద్ లోని మూసీ ప్రక్షాళన, అభివృద్ధికి కేంద్రం సహకరించాలని మోడీని రేవంత్ కోరారు. సోమవారం (మార్చి 4) రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీకి సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మోడీ పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధానిని కలిసి రాష్ట్ర సమస్యలను విన్నవించిన సంగతిని గుర్తుచేస్తూ, తాము ప్రస్తావించిన సమస్యల పరిష్కారం విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. డిఫెన్స్ భూములను స్కైవేల నిర్మాణానికి ఇచ్చినందుకు మోడీకి ఈ సభ వేదికగా కృతజ్ఞతలు చెప్పారు. అంతే కాదు తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోడీ పెద్దన్నలా సహకరించాలని కోరారు. ఇప్పుడే కాదు రేవంత్ తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత అసెంబ్లీ సమావేశాల తీరు తెన్నులలో కూడా గణనీయమైన మార్పు వచ్చింది. సస్పెన్షన్లు లేవు, ఏకపక్ష ప్రసంగాలు లేవు. విపక్షానికి తగిన సమయం ఇవ్వడమే

# గులాబీతోటలో చేరిన ఏనుగు



హైదరాబాద్, తెలంగాణ రాజకీయాలు కీలక మలుపులు తిరుగుతున్నాయి. భారత రాష్ట్ర సమితి.. బహుజన సమాజ్ పార్టీతో పొత్తులు పెట్టుకోవాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ .. కేసీఆర్ తో సమావేశం అయ్యారు. కలసి పని చేయడంపై చర్చించారు. పొత్తులు పెట్టుకోవాలని నిర్ణయంచుకున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూలు నుంచి ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల మధ్య పొత్తు కుదిరింది. మంగళవారం నాడు రాష్ట్ర బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి చర్చించారు. ఈ భేటీలో భాగంగా పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తుపై నిశితంగా చర్చించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఎన్నికల నేపథ్యంలో ఇందుకు సంబంధించి సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నట్టు ఇరు పార్టీల అధ్యక్షులు ప్రకటించారు. విధి విధానాలు త్వరలో ఖరారు కానున్నాయని ఇరు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో భేటీ ముగిసిన అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. బీఎస్పీతో గౌరవప్రదమైన పొత్తు ఉంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఎస్పీ హైకమాండ్‌తో మాట్లాడి అనుమతి తీసుకున్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్, బీఎస్పీ కలిపి పని చేయాలని నిర్ణయించామన్నారు. సీట్ల సర్దుబాటు, పొత్తు విధివిధానాలతో పాటు మిగతా విషయాలన్ని రేపు, ఎల్లుండి ప్రకటిస్తాం అని కెసిఆర్ తెలిపారు. కొన్ని సీట్లలో వారు, మేం కొన్ని సీట్లలో పోటీ చేస్తాం. నాగర్‌కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తారా..? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. పెద్దపల్లి నుంచి పోటీ చేయొద్దా..? రాష్ట్ర అధ్యక్షుడు కదా.. వరంగల్ నుంచి కూడా పోటీ చేయొచ్చు. జనరల్ సీట్లలో కూడా పోటీ చేయొచ్చు అని కేసీఆర్ తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీతో కలిసి పని చేయాలని నిర్ణయించు కున్నామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో భేటీ తర్వాత కేసీఆర్ ప్రకటించారు. బుధవారం బీఎస్పీ చీఫ్ మాయావతితో మాట్లాడతానని తెలిపారు. పొత్తు విధి విధానాలను త్వరలోనే ఖరారు చేస్తామని బీఎస్పీకి కొన్ని సీట్లను కేటాయిస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీతో తెలంగాణకు ముప్పు ఏర్పడిందని.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రాజ్యాంగానికి ఈ రెండు పార్టీలు తూట్లు పొడుస్తున్నాయన్నారు. వీటి నుంచి తెలంగాణ ను కాపాడుకోవడానికే పొత్తులు పెట్టుకున్నామని.. అన్ని విషయాలు త్వరలోనే తెలియ చేస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండింటినీ దేశంలో కట్టడి చేయాల్సిన అవసరం ఉందని.. మా స్నేహం తెలంగాణను పూర్తిగా మారుస్తుందని ప్రవీణ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు నెలలు కాకముందే కాంగ్రెస్ పై వ్యతిరేకత వచ్చిందన్నారు. ఐపీఎస్ ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ ఇచ్చి రాజకీయాల్లోకి వచ్చిన ప్రవీణ్ కుమార్ బీఎస్పీ చీఫ్ గా బాధ్యతలు తీసుకుని విస్తృతంగా పర్యటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వీలైనంత వరకూ గట్టి అభ్యర్థులనే నిలబెట్టారు. తను జనరల్ నియోజకవర్గం అయిన సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఒక్క ఎమ్మెల్యే కూడా బీఎస్పీ తరపు నుంచి నెగ్గలేదు. దీంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ భవిష్యత్ పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ పొత్తు ప్రతిపాదన తెరపైకి వచ్చింది. రెండు పార్టీలకు ఉభయతారకంగా ఉంటుందన్న అభిప్రాయంతో ముందడుగు వేసినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ పొత్తులకు వ్యతిరేకం. గతంలో కమ్యూనిస్టులతో పొత్తులు పెట్టుకుంటామని మాట ఇచ్చినా చివరికి హ్యాండిచ్చారు. ఒక్క మజ్లిస్ పార్టీతో మాత్రమే.. తెర వెనుక సహకారం ఉండేది. ఇప్పుడు మజ్లిస్ కూడా దూరమయింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి వలసలు పెరిగాయి. సిట్టింగ్ ఎంపీలు పార్టీ మారుతున్నారు. బీఎస్పీతో పొత్తులు పెట్టుకోవడం మంచిదన్న అభిప్రాయానికి కేసీఆర్ వచ్చారు. ఎన్ని స్థానాలు కేటాయిస్తారన్నది రెండు, మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కాళేశ్వరంపై కెసిఆర్‌ను బద్నాం చేసే కుట్ర



రాజన్న సిరిసిల్ల, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బాధపడవద్దని.. రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ విలువ ప్రజలందరికీ తెలిసిందని చెప్పారు. కాళేశ్వరం దండగా అంటూ కాంగ్రెస్ నాయకులు పబ్బం గడుపుకునే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంలో రెండు పిల్లర్లు కుంగి పోతే రిపేర్ చేయకుండా కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమపై కోపంతో నేతన్నలకు బతుకమ్మ చీరెలు ఆర్డర్ ఇవ్వడం లేదని అన్నారు. రైతులకు నీళ్లు ఇవ్వకుండా కేసీఆర్ మీద బురద జల్లాలని చూస్తున్నారని విరుచుకుపడ్డారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కరీంగనర్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. మతం పేరుతో ఓట్లు అడగడం తప్ప కరీంనగర్‌కు ఆయన ఏం చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలుపెడితే సిరిసిల్లలో ఉన్న మహేందర్ రెడ్డి వరకు అందరూ దగుల్బాజీలు, సన్నాసులు, చేతకాని వెధవలు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంటరీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో మంజూరైన రూ. 14 కోట్ల రోడ్డు రద్దు చేయడం కాదు.. నీకు దమ్ముంటే, చేతనైతే ప్రజల మనసు గెలుచుకోవాలి. దుబ్బాక నుంచి ముస్తాబాద్ వరకు తాను రెండు లేన్ల రోడ్డు మంజూరు చేశాను. నీకు చేతనైతే ఆ రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా మార్చి ప్రజల మనసును గెలుచుకోవాలి. తన మీద కోపంతో సిరిసిల్ల నేతన్నల కొంప పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేశారు. కేసీఆర్ మీద కోపంతో చిల్లర రాజకీయం కోసం కాళేశ్వరం వేస్ట్ అంటున్నారు. రైతులకు నీళ్లు ఇవ్వొద్దు.. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతో దివాళా, దగుల్బాజీ రాజకీయం చేస్తోంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. కేసులకు, జైళ్లకు భయపడేది లేదు.. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ గుండెల్లో రైళ్లు పరుగెత్తించాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని పనులను రద్దు చేస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు, నేతన్నలను ఆదుకున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయలేదు.. రైతుబంధు వేయలేదు. ఎల్ఆర్ఎస్‌పై రేపు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేయాలి. బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలపై కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోంది. డిసెంబర్ 9న అన్ని హామీలు నెరవేరుస్తామని రేవంత్ మాట తప్పారు. బీఆర్ఎస్ కేవలం 4 లక్షల ఓట్ల తేడాతోనే ఓడిపోయింది. కరీంనగర్‌కు బండి సంజయ్ చేసిందేమీ లేదు. మతం పేరుతో ఓట్లు అడగడం తప్ప సంజయ్ చేసిందేమీ లేదు. అయోధ్య పేరు మీద ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తోంది. ఈ నెల 12వ తేదీన కరీంనగర్‌లో కదన భేరి బహిరంగ సభ నిర్వహిస్తాం అని కేటీఆర్ తెలిపారు.

# విశాఖ పేరుతో ప్రజలకు భ్రమలు



అమరావతి, విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తానని సీఎం వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి... పగటి కలలు కంటున్నారని టీడీపీ ఏపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో జనగ్ ప్రేలాపనలు పేలుతున్నారని అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల వేల ఉత్తరాంధ్రపై జగన్ ప్రేమ వెలగబోస్తున్నారన్నారు. విశాఖలోనే ప్రమాణస్వీకారం చేస్తానని జగన్ పగటి కలలు కంటున్నారని.. విశాఖ మీద అంత ప్రేమ ఉన్న సీఎం జగన్‌రెడ్డికి.. పరదాలు కట్టుకొని తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. విశాఖలో జగన్ గ్యాంగ్ రూ. 40వేల కోట్ల భూదోపిడీకి పాల్పడిందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. లూలూ, ఐబీఎం వంటి ప్రఖ్యాత కంపెనీలను విశాఖ నుంచి తరిమేసి.. యువతకు ఉపాధి అవకాశాలను దూరం చేసిన కీచకుడు జగన్ అని మండిపడ్డారు. తన కేసుల మాఫీ కోసం హోదాను, ఉక్కును తాకట్టు పెట్టారని విమర్శించారు. రాజధాని అమరావతిని చెరిపేయడంతో పాటూ 13 జిల్లాల అభివృద్ధిని జగన్ రెడ్డి చంపేశారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయకుండా విశాఖలో భూములు కొట్టేసేందుకే రాజధాని నాటకానికి జగన్ రెడ్డి తెరలేపారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. నిజంగా విశాఖ మీద అంత ప్రేమ ఉన్న జగన్ రెడ్డికి పరదాలు కట్టుకొని తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఫటులు లేనిదే అడుగులు కూడా వేయలేని జగన్ రెడ్డి ఎన్నికల వేళ ఉత్తరాంధ్రపై ప్రేమ వెలగబోస్తున్నారన్నారు. ఓట్ల కోసం ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్నారని విమమర్శించారు. ఉత్తరాంధ్ర జలవనరుల ప్రాజెక్టుల పూర్తి చేయడానికి ఇప్పటి వరకు వైసిపి కేవలం రూ. 450 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. కేంద్ర పర్యావరణ శాఖ వద్దని చెప్పినా వినకుండా రుషికొండను ఆక్రమించి కొండకు గుండు కొట్టి ప్యాలెస్‌లు నిర్మించుకున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో విశాఖకు ఒక్క కంపెనీ, ఒక్క పరిశ్రమను కూడా విశాఖకు తీసుకురాలేకపోయారన్నారు. అందరి ఆమోదంతో ఏపీ రాజధానిగా అమరావతిని ఎంపిక చేసి ప్రపంచ నగరాలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు నాయుడు నడుం బిగించారన్నారు. కాని జగన్ రెడ్డి కక్షపూరితంగా ప్రజారాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి రాష్ట్ర ప్రజల కలలను చెరిపేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ చిత్రపటం నుంచి రాజధానిగా అమరావతిని చెరిపేయటంతో పాటు 13 జిల్లాల అభివృద్ధిని కుంటుపడేలా చేశారని వివరించారు. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు క్యూ కడతాయని ఎన్నికల ముందు చెప్పిన జగన్ రెడ్డి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక హోదాపై పోరాడకుండా తన కేసుల మాఫీ కోసం హోదాను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ సమస్యను పక్కదారి పట్టించేందుకు విశాఖను రాజధానిగా ప్రకటించి ప్రజలను మభ్యకు గురి చేసే కుట్రకు జగన్ రెడ్డి తెరలేపారు. ఇలాంటి మభ్యపెట్టే మాటలను ప్రజలు నమ్మబోరని, జగన్ ఓటమి ఖాయమైందని అన్నారు.

# మాఫియాను తయారుచేసుకున్న చంద్రబాబు



అమరావతి:చంద్రబాబు ఒక మాఫియాను తయారు చేసుకుని బీసీ డిక్లరేషన్ అంటూ మాట్లాడుతున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు. గెలిచే అవకాశమే ఉంటే పొత్తులు ఎందుకని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు చేయని వాడికి ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే అర్హత ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వడ్డెర ఆత్మీయ సమావేశంలో సజ్జలతో పాటు ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, లేళ్ల అప్పిరెడ్డి, వడ్డెర కారొరేషన్ ఛైర్మన్ దేవళ్ళ రేవతి, పలువురు పార్టీ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, మన దగ్గర అవకాశం దక్కని వారు బయటకు వెళ్తున్నారని, గుమ్మనూరి జయరాం రాజీనామా చేస్తే ఆయన్ను టీడీపీ జాయిన్ చేసుకుంటోందన్నారు. జయరాం అక్రమాలు చేశారంటూ చంద్రబాబు తన అనుకూల ప్రచారం చేశారు. మరి ఇప్పుడు ఎలా చేర్చుకుంటున్నారని అంటూ ప్రశ్నించారు. చంద్రబాబుకు బలం ఉంటే పొత్తులు ఎందుకు?. వలంటీర్ల గురించి మేము గర్వంగా ఫీలవుతాం. చంద్రబాబు తన జన్మభూమి కమిటీలను మళ్లీ తెస్తామని చెప్పగలరా అని ప్రశ్నించారు. జగన్ పై రాజకీయ విమర్శలు చేయలేక గొడ్డలి పోటు అంటూ మాట్లాడుతున్నారు. పురందేశ్వరి, షర్మిల, సీపీఐ, సీపీఎం, దత్తపుత్రుడుతో పాటు ఇప్పుడు మేధావులు అంటూ మరికొందరితో వరుసగా విమర్శలు చేస్తున్నారు. కొత్తగా వచ్చిన పార్టీ తరహాలో చంద్రబాబు బీసీలపై హామీలను ఇస్తున్నారు. జగన్ చేసినవన్ని తానే చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారు. బరితెగించేలా చంద్రబాబు ప్రవర్తన ఉందని సజ్జల ధ్వజమెత్తారు. ఎస్సీ, బీసీ డిక్లరేషన్ పేరుతో మాటలు చెబుతున్నారు. 2014-19 మధ్య చంద్రబాబు ఏమి చేశారు?. జన్మభూమి కమిటీల పేరుతో మాఫియా గ్యాంగ్‌ని చంద్రబాబు తయారు చేశారు. చివరికి మరుగుదొడ్ల విషయంలో కూడా అక్రమాలు చేశారు. రాజధాని పేరుతో అతిపెద్ద స్కామ్ చేశారు. ఇంక చాలు అంటూ ప్రజలు 2019లో చంద్రబాబుని సాగనంపారు. 23 ఎమ్మెల్యేలను లాక్కొని తొక్కాలని చూసినా జగన్ నిలబడ్డారు. సీఎం జగన్ వెనుకబడిన వర్గాలకు 70శాతం పదవులు ఇచ్చారు. అన్ని వర్గాలలో ఉన్న మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఆయా వర్గాల్లో నాయకత్వం పటిష్టత కోసం జగన్ కష్టపడ్డారు. ఇలాంటి ప్రయత్నాలు ఎప్పుడూ జరగలేదు.. చట్టం చేసి మరీ జగన్ చర్యలు చేపట్టారు. జగన్‌కి ఉన్న నిబద్ధత మరొకరు కి లేదు.. జగన్ ఒక రెఫార్మర్‌గా ఆలోచనలు చేశారని సజ్జల పేర్కొన్నారు. బీసీల్లో వడ్డెరలకు పూర్తి న్యాయం జరుగుతుంది. చంద్రబాబు అనుకూలంగా సర్వేలు లేవు. అయినప్పటికీ అనుకూలంగా ఉన్నట్టు తన అనుకూల మీడియాతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని సజ్జల మండిపడ్డారు.

# కాంగ్రెస్‌కు తలనొప్పిగా సర్దుబాటు



హైదరాబాద్,తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. బిజెపి 9 సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్ కేవలం అధికారికంగా ఒక్కసీటులో అభ్యర్థి పేరును తెలిపింది. బిఆర్ఎస్ 4 సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. ఈ క్రమంలో ఏ క్షణంలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. కాంగ్రెస్‌లో ఆశావహులు పెరిగారు. నాగర్ కర్నూలు నుంచి మల్లురవి తాను పోటీ చేయడం ఖాయమని అంటున్నారు. ఖమ్మం సీటు కోసం పలువురు పోటీపడుతున్నారు. సిపిఐకి ఇప్పుడు సీటు కేటాయించడం కాంగ్రెస్‌కు తలనొపపిగా మారింది. కాంగ్రెస్‌తో పొత్తులో ఉన్న సీపీఐ.. ఖమ్మంఎంపీ సీట్‌పై ఆశలు పెట్టుకుంది. పొత్తులో భాగంగా ఎంపీ సీటు ఇవ్వాలని కాంగ్రెస్‌ని సీపీఐ కోరుతుంది. ఈమేరకు తెలంగాణలో 5 ఎంపీ స్థానాలు ప్రతిపాదించింది సీపీఐ. ఖమ్మం, నల్గొండ, భువనగిరి, వరంగల్, పెద్దపల్లి ఎంపీ సీట్లలో ఏదో ఒక సీటు కేటాయించాలని కాంగ్రెస్‌కి తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. ప్రతిపాధించిన 5 ఎంపీ స్థానాల్లో ఒక్కటైన ఇస్తుందని ఆశీస్తున్నట్లు కూనంనేని చెప్పారు. ఖమ్మంలో పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. రాష్ట్రంలోని మిగిలిన స్థానాలతో పోలిస్తే ఈ ఐదు ఎంపీ సీట్ల పరిధిలో బలంగా ఉన్నామని సీపీఐ చెప్తోంది. కాంగ్రెస్ సహకరించి ఒక సీటు కేటాయిస్తే.. గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తు పెట్టుకుని ఒక సీటు కేటాయించినట్టే.. ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లోనూ ఒక సీటు కేటాయించాలని కోరుతోంది. ఒక్క సీటైనా ఇచ్చేలా ఒప్పిస్తామని చెప్తున్నారు కూనంనేని. కమ్యూనిస్టులు ఉంటేనే ఇండియా కూటమికి బలం అని తమకు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ స్థానామైన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమిలో భాగంగా తమిళనాడులో సీపీఐకి డీఎంకే రెండు సీట్లు కేటాయించిందని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ మనుగడ రోజురోజుకి తగ్గిపోతుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్లేస్‌ను బీజేపీ భర్తీ చేసేందుకు చేస్తున్న ప్లాన్స్‌ని కాంగ్రెస్ తిప్పికొట్టాలని చెప్పారు. సీపీఐ పొత్తుతో కాంగ్రెస్‌కి మరింత బలం చేకూరుతుందని కూనంనేని సాంబశివరావు చెప్పారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఇప్పుడు ఆశావహులు పెరిగారు. 17 సీట్లలో కూడా అంతా పోటీలో ఉన్నారు. ఒక్కో సీటులో కనీసం పదిమంది రంగంలో ఉన్నారు. ఈక్రమంలో సిపిఐని సర్దుబాటు చేయడం కాంగ్రెస్ పార్టీకి అంత సులువు కాదు.

## కడప జైలులో దేవిరెడ్డి ప్రలోభాలకు గురిచేశారు

కడప, కడప జైలులో దేవిరెడ్డి చైతన్య రెడ్డి తనను ప్రలోభాలకు గురి చేయడం వాస్తవమని వివేకా హత్యకేసులో అప్రూవర్ దస్తగిరి తెలిపారు. జైలులోని సీసీ ఫుటేజీ బయటకు తీయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో దస్తగిరి మాట్లాడారు. 'రాజకీయ కుట్రలో భాగంగానే వివేకా హత్య జరిగింది. ఎంపీ టికెట్ కోసమే వివేకాను హతమార్చారు' అని దస్తగిరి మరోమారు స్పష్టం చేశారు. .'జైలు అధికారుల తీరుపై సీబీఐని ఆశ్రయిస్తా. కడప జైలులో ప్రలోభాలపై ఎస్పీ, సీబీఐ ఎస్పీకి లేఖ రాశా. జైలులో సీసీ కెమెరాలు పని చేసేలా చూసే బాధ్యత అధికారులదే. చైతన్య ప్రలోభాలపై మీడియాను ఆశ్రయించాలని నా భార్యకు చెప్పా. జైలులో జరిగిన విషయాలన్నింటినీ వివరించి కడప జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తా. జైలు అధికారులు నన్ను ప్రలోభాలకు గురి చేసేలా ప్రవర్తించారు.

# సమాఖ్య స్ఫూర్తికి వక్రభాష్యం చెప్పొద్దు..



న్యూఢిల్లీ,రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్య స్ఫూర్తికి వక్రభాష్యం చెప్పేలా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలున్నాయని ఢిల్లీలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి ఆరోపించారు. మంగళవారం ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానిని పెద్దన్నలా వ్యవహరించాలని కోరారని గుర్తుచేశారు.దానర్థం ఆయన కాంగ్రెస్ పార్టీకి సహకరించమని కోరినట్టు కాదని, రాష్ట్రాభివృద్ధికి సహకరించమని అర్థమని చెప్పారు. కానీ ఈ విషయంపై కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డినే అడగండి" అనడం ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకంగా మాట్లాడినట్టేనని మల్లు రవి అన్నారు. ప్రధాని పదవిలో ఎవరున్నా తాము గౌరవిస్తామని చెప్పారు. తాము ప్రకటించిన 6 గ్యారంటీలు ఎలా అమలు చేస్తారో అర్థం కావడం లేదని చెబుతున్న కిషన్ రెడ్డి.. తాము అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం ద్వారా 18 కోట్ల మంది ప్రయాణిస్తున్నారని గుర్తుచేశారు.గద్వాలలో 1,200 మంది రూ. 10 లక్షల చొప్పున ఉచితంగా వైద్య సౌకర్యం పొందారని, రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది ఉచిత వైద్య సదుపాయాలు పొందుతున్నారని తెలిపారు. పథకాల అమలు అర్థం కాకపోతే ఆర్టీఐ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని హితవు పలికారు. కిషన్ రెడ్డి రాజకీయంగా కాంగ్రెస్ పై బురద జల్లుతున్నారని అన్నారు. మార్చి 11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తున్నామని, అన్ని గ్యారెంటీలు అమలు చేసి చూపిస్తామని మల్లు రవి అన్నారు. చెప్పిన గ్యారెంటీలు అమలు చేయకపోతే అప్పుడు నిలదీయాలని అన్నారు.బీజేపీ - బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని మల్లు రవి అన్నారు. ఏడాదిలోగా 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని చెప్పారు. 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామని, నిరుద్యోగ యువత సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో మహిళలు, పేదలు, రైతులు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. బీజేపీ మాత్రమే సంతోషంగా లేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కుంగిన పిల్లర్లకు రిపేర్ చేస్తే మొత్తం డాం కూలిపోయే ప్రమాదముందని డ్యామ్ సేఫ్టీ అధికారులు చెబుతున్నారని, తాము డ్యామ్ సేఫ్టీ అధికారులు చెప్పినట్టు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

బీఎస్పీతో పొత్తు లేదు

కాంగ్రెస్ సారథ్యంలోని విపక్ష ఇండి కూటమిలో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) లేదని మల్లు రవి తెలిపారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేయడానికి కూడా బీఎస్పీ సిద్ధంగా లేదని వివరించారు. అందుకే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ నేతలను కలిశారని తెలిపారు. త్వరలో కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల ప్రకటన ఉంటుందని, ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్ర ఎన్నికల కమిటీ అభ్యర్థుల జాబితా సిద్ధం చేస్తోందని తెలిపారు.స్క్రీనింగ్ జరిగిన తరువాత పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ అభ్యర్థులను ఖరారు చేస్తుందని అన్నారు. షెడ్యూల్ రాకముందే.. రాజకీయ స్వలాభం కోసం బీఆర్ఎస్, బీజేపీలు అభ్యర్థులను ప్రకటిస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల కోసం వెతుక్కుంటున్నాయని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీ ఎన్ని పొత్తులు పెట్టుకున్నా గెలిచేది మాత్రం కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని మొత్తం 17 సీట్లలో 14 సీట్లు గెలుపొందుతామని తెలిపారు. నాగర్‌కర్నూల్ పరిస్థితిని కేసీ వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లానని, టికెట్ తనకే వస్తుందన్న నమ్మకం ఉందని చెప్పారు. సర్వేలు సైతం తనకే అనుకూలంగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు.

## దేశవ్యాప్తంగా ఎన్ఐఏ సోదాలు

చెన్నై,బెంగళూరు కేఫ్ పేలుళ్ల కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మంగళవారం తమిళనాడు, కర్ణాటక సహా దేశంలోని అనేక ఇతర ప్రాంతాల్లో ఉదయం నుంచి సోదాలు చేపట్టింది. లష్కరే తోయిబా దక్షిణ భారత కమాండర్ తడియంతవిడ నసీర్ బెంగళూరు సెంట్రల్ జైలులో కొంతమంది యువకులకు శిక్షణ ఇచ్చాడని, వారిలో చాలా మంది ప్రస్తుతం జైలు నుంచి బయటపడ్డారనే సమాచారం మేరకు ఎన్ఐఏ విచారణ జరుపుతోంది. రామేశ్వరం కేఫ్ పేలుడు ఘటనపై దర్యాప్తు చేపట్టిన ఎన్ఐఏ ఈ యువకులపై దృష్టి సారించిందని, వారిలో కొందరికి తమిళనాడులోని కడలూరు, చెన్నైలతో సంబంధాలున్నాయని

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com